


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 209 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 5 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 209 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 5 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- పోలవరం ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం
- ఈ మేరకు జలశక్తిశాఖ వార్షిక నివేదికలో స్పష్టం చేసింది
- దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరుమెదపడటం లేదు
- లోకేష్‌ను భవిష్యత్ సీఎంను చేయడానికి కేంద్రం ముందు సాగిలపడ్డ చంద్రబాబు
- మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు
- చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ పావు
- ఎప్పుడు కష్టాల్లో ఉన్న చంద్రబాబుకు కాపాడేందుకు షర్మిలమ్మ యత్నం
- కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాకుండా.. వైయస్ జగన్ పై కక్షసాధింపు లక్ష్యం
- షర్మిలమ్మ నైతికత ప్రశ్నార్థకం
- గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు



పెన్ పవర్ డెస్క్:లోకేష్‌ను భవిష్యత్ సీఎంగా చేసుకునేం దుకు బీజేపీ అండకోసం పోలవరం ఎత్తుపై కేంద్రంతో చంద్రబాబు రాజీపడ్డారని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కేంద్ర జలశక్తిశాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తున్నామని స్పష్టం చేసినా సీఎం చంద్రబాబు నోరు మెదపడం లేదని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరంను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు తాకట్టు పెడుతున్నారని మండిప డ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఎన్డీఏ కూటమి వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోంది. చంద్రబాబు విభజిత ఏపీకి సీఎం అయిన తరువాత విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఇస్తామని చెబితే దానికి బదులుగా ప్రత్యేక ప్యాకేజీ అడగటం వల్ల రాష్ట్రం నష్టపోయింది. ప్రత్యేక హోదాను మంటగలిపిన వ్యక్తి చంద్రబాబు. అంతకన్నా మరో ప్రమాదకరమైన నిర్ణయాన్ని చంద్రబాబు తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను సర్వ నాశనం చేసే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. పోలవరంకు రెండు లెవల్స్ ఉన్నాయి. మొదటి లెవల్ 41.15 మీటర్లు కాగా, రెండో లెవల్ 45.72 మీటర్లు. ఈ రెండో లెవల్ వరకు రిజర్వాయర్‌లో నీటిని నిలపగలిగితేనే పూర్తిస్థాయి

వివరాలు 2లో..

## ఈ-కేవైసీ నమోదు కాలేదని ధాన్యం కొనుగోళ్లు ఆపేది లేదు



పెన్ పవర్ డెస్క్:ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా దళారులకు చోటు లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తిరుపతి వెంకటగిరి మండలం యాతలూరులో రైతులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తీసుకున్న ధాన్యానికి 24 గంటల్లోనే నగదు చెల్లిస్తున్నాం. రైతుల నుంచి 36లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. వారి ఖాతాల్లో రూ.8,300 కోట్లు జమ చేశాం. తిరుపతి జిల్లాల్లోనే 74వేల టన్నులు సేకరించాం. ఖరీఫ్‌లోనూ మరో 56 వేల టన్నులు కొనుగోలు చేస్తాం. ఈ-కేవైసీ నమోదు కాలేదని ధాన్యం కొనుగోళ్లు ఆపేది లేదు"అని అన్నారు.

## నూతన మైనింగ్ పాలసీతో సమస్యల పరిష్కారం



పెన్ పవర్ డెస్క్: ఏపీలో మైనింగ్ రంగంలో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మైనింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. నూతన పాలసీతో మైనింగ్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రకాశం జిల్లా గొల్లాపల్లిలో బిల్డింగ్ మెటీరియల్ సెజ్‌లో రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ కటింగ్, క్వార్ట్జ్ నుంచి భవన సామగ్రి తయారీ యూనిట్లను పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో 1,500కి పైగా మైనింగ్ సంస్థలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఒంగోలు సెజ్‌లో వందకుపైగా

వివరాలు 2లో..

## రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు



- మొత్తం ముస్లిం సమాజం దీనిపై రగిలిపోతోంది
- దీని నుంచి దృష్టి మళ్ళించేందుకు చంద్రబాబు తాజా డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం
- వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదంటూ తప్పుడు ప్రచారం
- పచ్చమూకతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విష ప్రచారం
- పార్లమెంట్‌లో వైయస్ఆర్‌సీపీ ఆ బిల్లును ఎలా వ్యతిరేకించిందో దేశం మొత్తం చూసింది
- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున

పెన్ పవర్ డెస్క్: వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతివ్వడం పై ముస్లిం సమాజం ఆగ్రహంగా ఉందని గ్రహించిన చంద్రబాబు దాని నుంచి దృష్టి మళ్ళించేందుకు తాజాగా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడు తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ

వివరాలు 2లో..

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

- భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేత
- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేయడంతో తప్పిన ప్రాణాపాయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా భద్రాచలానికి కాంగ్రెస్ నేతలు

వివరాలు 2లో..



## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

పెన్ పవర్ డెస్క్: సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ , జనసేన , బీజేపీ( కోసం కష్టపడి పని చేసి పదవులు కోసం ఆశలు పెట్టుకున్నవారికి గుడ్ న్యూస్ తెలిపారు. గత ఎన్నికల్లో సీట్లు రాకపోయినా ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం చాలా మంది కీలక నేతలు తీవ్రంగా కృషి

వివరాలు 2లో..




## సచివాలయంలో అగ్ని ప్రమాదం... ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- సచివాలయంలోని రెండో బ్లాక్‌లో అగ్ని ప్రమాదం
- బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో చెలరేగిన మంటలు
- ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం




పెన్ పవర్ డెస్క్:ఏపీ సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ముఖ్యమంత్రికి సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, జీఏడీ సెక్రటరీ ముఖేశ్ కుమార్

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నాగబాబు
- ఫ్లెక్సీలో టీడీపీ నేత వర్మ ఫొటో లేకపోవడంతో టీడీపీ శ్రేణుల రచ్చ
- జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు

పెన్ పవర్ డెస్క్:జనసేన ఎమ్మెల్సీ నాగబా బు తన తొలి అధికారిక కార్యక్ర మంలో పాల్గొన్నా రు. పిఠాపు రం నియోజక వర్గంలోని గొల్లప్రోలు మండలంలో ఈరోజు ఆయన పర్యటించారు.

వివరాలు 2లో..



## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

- తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఉన్న శ్రీనివాస దీక్షితులు
- తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్
- టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు



వివరాలు 2లో..

## చైనా కూడా తగ్గేదే లేదు: అమెరికాపై 34శాతం సుంకాలు



పెన్ పవర్ డెస్క్: అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది."చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా

వివరాలు 2లో..

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం

- ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం
- అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందన్న అనిత
- అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందన్న హెూం మంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్ లో ఈ ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటన జరిగిన ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబా బు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, హెూం మంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా ఉన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ...

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుధీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబంధనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు.సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. అలాగే, ఈ బిల్లు కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ. 1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు షాక్ ఇచ్చింది తెలుగుదేశం. వక్ఫ్ బిల్లు సవరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసింది టిడిపి. మరోవైపు జెడియు సైతం తెలుగుదేశం పార్టీకి జత కలిసింది. కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమి ఆ రెండు పార్టీలపై పెంచిన ఒత్తిడి పనిచేయలేదు. పైగా తాము చేసిన పనికి సమర్థించుకున్నాయి ఆ రెండు పార్టీలు. ఈ బిల్లు సవరణ అనేది ముస్లింలకు ప్రయోజనమే తప్ప.. నష్టం కాదని కూడా వాదించాయి. దీంతో ముస్లిం ల్లో ఈ రెండు పార్టీలను దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం విఫలమైనట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైగా తాము ముస్లింలకు ప్రయోజనం చేకూర్చామే తప్ప.. నష్టపరచలేదని వారు రెండు పార్టీల ఎంపీలు లోక్సభ వేదికగా ప్రకటించారు. ఒక విధంగా చెప్పాలంటే ఈ అంశం ద్వారా ఎన్డీఏ కూటమిలో చీలికలు తేవాలన్న ప్రయత్నాలకు బాగానే చెక్ చెప్పాయి తెలుగుదేశం, జెడియు.

# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

సామర్థ్యతో ప్రాజెక్ట్ ను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కృష్ణాడెల్టాకు కావాల్సిన 80 టీఎంసీలు, గోదావరి డెల్టా స్థిరీకరణ, విశాఖపట్నంలోని పారిశ్రామిక అవసరాలకు నీటిని, ఉత్తరాంధ్రకు తాగునీటిని అందించాలంటే ఖచ్చితంగా పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సిందే. అప్పుడే రిజర్వాయర్‌లో 194.6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

**జలశక్తి వార్షిక నివేదికపై స్పందించండి**

తాజాగా 41.15 మీటర్లకే ప్రాజెక్ట్ ఎత్తును పరిమితం చేస్తూ, దానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తన వార్షిక నివేదికలో స్పష్టం చేసింది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అంగీకారం తెలిపారు. దీనికి గానూ రూ.12,157.53 కోట్లు ఇచ్చి ప్రాజెక్ట్ బాధ్యత నుంచి తప్పుకుంటున్నామని జలశక్తి శాఖ పేర్కొంది. ఇది తప్పని రాష్ట్రప్రభుత్వం చెప్పగలదా? తెలుగుదేశంకు వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతి దీనిని ఖండిస్తూ కథనం రాయగలవా? ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలంటే దానికి ఇంకా రూ.25వేల కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉంది. దీనిని ఇవ్వడం కుదరదని కేంద్రప్రభుత్వం చేతెలెత్తేస్తే, సీఎం చంద్రబాబు దానికి అంగీకరించారు. పోలవరం పోయినా ఫరవాలేదు, ఆయనకు ఉన్న సొంత ప్రయోజనాలే ముఖ్యం. ఇది ఇలా ఉంటే కొత్తగా బనకచర్ల, గేమ్‌ఛేంజర్ అంటూ మరో కొత్త డ్రామాకు చంద్రబాబు తెరతీశారు. గోదావరిడెల్టా స్థిరీకరణకు కూడా నీరు అందించలేని స్థితికి పోలవరం ప్రాజెక్ట్‌ను తీసుకువస్తున్నారు. దీనిమీద గతంలోనే చాలాసార్లు మా ఆందోళనలను వెల్లడించాం. పోలవరం ఎత్తును తగ్గించేస్తున్నారంటే, లేదు తరువాత దీనిని మేం పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు సమర్థించుకుంటున్నారు. రాష్ట్రం కాదు నిధులు ఇచ్చే కేంద్రంతో ఈ మాట చెప్పించాలని డిమాండ్ చేస్తే వారి నుంచి ఎటువంటి సమాధానం లేదు. చాలా దుర్మార్గమైన విధానాలకు పాల్పడుతున్నారు. ముగ్గురు కేంద్రమంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కనీసం మాట్లాడటం లేదు. పోలవరం ప్రాజెక్ట్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారు. పోలవరం అనేది స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారి కల. ఈ రాష్ట్ర ప్రజల జీవనాడి. కేవలం 115.44 టీఎంసీలకు పరిమితమయ్యే పరిస్థితిని తీసుకువస్తున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ నోరు విప్పాలి.

**డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మదే సింహభాగం**

చంద్రబాబు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుంటారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేసింది. ముస్లింలకు అండగా ఉంటామనే మా నిర్ణయాన్ని పార్లమెంట్ సాక్షిగా గట్టిగా వినిపించాం. అదే క్రమంలో తెలుగుదేశం ముస్లింలకు అన్యాయం జరిగేలా రాజ్యాంగ విరుద్దంగా చేసిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికి మైనార్టీల ఆగ్రహానికి గురయ్యింది. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి చంద్రబాబు తన రాజకీయ కుతంత్రాన్ని అమలు చేస్తున్నారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ సింహభాగంను పోషిస్తున్నారు. మొన్న వరదల విషయంలో కూడా చంద్రబాబును కాపాడటానికి షర్మిలమ్మను డైవర్షన్ పాలిటిక్స్ కింద ప్రయోగించారు.

**చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మ**

రాజకీయంగా వైయస్ జగన్ గారితో పోటీ పడాల్సిన అవసరం షర్మిలమ్మకు లేదు. వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్, చంద్రబాబులు కలిసి చేసిన దుర్మార్గమైన రాజకీయాల వల్ల వైయస్ జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. అలాంటి కాంగ్రెస్‌తో షర్మిలమ్మ చేతులు కలిపారు. తొలుత తెలంగాణలో సొంత పార్టీ పెట్టి, తరువాత కాంగ్రెస్‌లో చేరి, అక్కడి నుంచి ఏపీకి వచ్చి వైయస్ జగన్ పై యుద్దం ప్రకటిస్తున్నారు. మీకు ఆస్తుల తగాదా ఉందా? రాజకీయ తగాదా ఉందా? లేదా రాజకీయంగా చంద్రబాబుకు సహాయం చేయాలనే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారా? చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలా మారారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలనుకున్నప్పుడల్లా షర్మిలమ్మ వచ్చి మాట్లాడుతున్నారు. లడ్డూ వ్యవహారం సీరియస్ గా ఉన్నప్పుడు షర్మిలమ్మ వచ్చి వేరే అంశాలతో విషయాన్ని డైవర్ట్ చేశారు. ఆస్తి తగాదాలు ఉంటే కోర్ట్‌లో తేల్చుకోవాలి. ఎప్పుడైనా మీకు కంపెనీలో వాటాలు ఉన్నట్లు మీరు చూశారా? వివాహం జరిగి పాతికేళ్ళ కిందట వెళ్లిపోయిన చెల్లెలుకు వాటాలు ఇస్తారా? చంద్రబాబుకు కూడా ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. హెరిటేజ్‌లో వారికి వాటా ఇస్తారా? వైయస్ఆర్ మరణం తరువాత వైయస్ జగన్‌కు చెందిన అన్ని ఆస్తులపైనా కేసులుండి అటాచ్ చేశారు. ఆ కేసులు తేలకుండానే నాకు ఆస్తిలో వాటాలు ఇవ్వాలని ఎలా అడుగుతున్నారు? అన్నకు ఇష్టం అయితే, ప్రేమ ఉంటే వాటా ఇస్తారే తప్ప హక్కుగా మీకు వాటాలు ఎలా ఇస్తారు? ఇప్పటికే కోర్ట్‌కు వెళ్ళారు. అక్కడ తేల్చుకోవాలే తప్ప వ్యక్తిగత కక్షతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు పావుగా ఉపయోగపడటం దురదృష్టకరం. షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వ్యవహరించాలే తప్ప, వైయస్ జగన్ గారిని వేధించడమే లక్ష్యంగా పనిచేయడం సరికాదు. ఎన్నికల సమయంలో వైయస్ జగన్ గారికి దెబ్బ తగిలితే దానిపైన కూడా షర్మిలమ్మ చేసిన వ్యాఖ్యానాలు అందరినీ బాధించాయి. షర్మిలమ్మ నైతికతను ప్రశ్ని స్తున్నాం. వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించిన తీరు, వైయస్ జగన్‌ను పదహారు మాసాలు జైలుపాలు చేసిన కక్షసాధింపులు చూసి కూడా ఆ పార్టీలో ఎలా చేరారు? ఇదేనా మీ చిత్తశుద్ధి?

# రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు

- మొదటి పేజీ తరువాయి

రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ వక్ఫ్ సవరణ బిల్లు సందర్భంగా విప్ జారీ చేయలేదంటూ చంద్రబాబు తన పచ్చమూకతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారానికి తెగబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులు, నేటి వక్ఫ్ సవరణ బిల్లు వరకు చంద్రబాబు అబద్దాలకు అంతు లేకుండా పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే...**

టీడీపీ అధినేత చంద్రబాబు తాజాగా మరోసారి మైనార్టీలకు వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల్లో వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. మైనార్టీలకు నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించను అని ఎన్నికల సమయంలో ఘంటాపథంగా చెప్పారు. తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారు. టీడీపీ చేసిన ద్రోహాన్ని ముస్లిం మైనార్టీలు చర్చించుకుంటున్నారు. ముస్లింలు దీనిపై ప్రశ్నిస్తుండటంతో చంద్రబాబు తనకు అలవాటు అయినా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ఎంపీలకు వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని, బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిందంటూ తప్పుడు వార్తలను సోషల్ మీడియాలోప్రచారం చేయిస్తున్నారు. టీడీపీ అనుకూల జర్నలిస్టులతో ఈ తప్పుడు వార్తలను పెద్ద ఎత్తున వైరల్ చేయిస్తున్నారు. చాలా స్పష్టంగా వైయస్ఆర్‌సీపీ రాజ్యసభలో జారీ చేసిన విప్‌ను కూడా ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాను. గతంలోనే ఈ బిల్లును వైయస్ఆర్‌సీపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగ విరుద్దమైన ఈ బిల్లుకు పార్లమెంట్ రెండు సభల్లోనూ వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకంగా ఓటు వేయడం దేశం మొత్తం చేసింది. మైనార్టీలకు వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని, వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్దమంటూ పార్టీ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభలో మాట్లాడిన మాటలను దేశమంతా టీవీల్లో చూసింది. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు మాత్రం అబద్దాలతో విషం చిమ్మే కార్యక్రమాన్ని తనకు అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు.

**అబద్దాలతోనే బాబు రాజకీయ జీవితం**

ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులకు సంబంధించిన అబద్దాల నుంచి నేటి పీ4 కార్యక్రమం వరకు అన్ని చంద్రబాబు చెప్పిన పచ్చి అబద్దాలే. ఎన్నికలకు ముందు ప్రభుత్వ అప్పులు

రూ. 14 లక్షల కోట్లు అంటూ పదేపదే చెప్పాడు. ఇప్పుడు రూ.పది లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని అన్నారు. ఆధారాలు చూపమంటే ముఖం చాటేస్తున్నారు. మొత్తం రాష్ట్ర అప్పులు రూ.5.62 లక్షల కోట్లు అని కేంద్రప్రభుత్వం తేల్చి చెప్పింది. పీ4కి సంబంధించి సమాజంలో 20 శాతం పేదలను పదిశాతం సంపన్నుల ద్వారా పేదరికం నుంచి బయటకు తీసుకువస్తానని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే దానిలో 1.41 కోట్ల కుటుంబాలు తెల్లరేషన్ కార్డు అంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు. అంటే 90 శాతం పేదవారే ఉన్నారు. కేవలం 8.60 లక్షల కుటుంబాలు మాత్రమే ఆదాయపన్ను కడుతున్నాయి. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు దీనికి విరుద్దంగా ఎలా అబద్దాలు చెబుతున్నారు? మొత్తం చంద్రబాబు రాజకీయ జీవితమే అబద్దాలతో నిండిపోయింది. దానికి కొనసాగింపే తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని చెప్పడం.

# చైనా కూడా తగ్గేదే లేదు: అమెరికాపై 34శాతం సుంకాలు

- మొదటి పేజీ తరువాయి

నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 13లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి.

ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది. “చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు.. నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది” అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా-చైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.

## ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- మొదటి పేజీ తరువాయి

గొ ల్లప్రోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్న క్యాంటీన్ ను నాగబాబు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా అక్కడ కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ శ్రేణులు, జై జనసేన అంటూ జనసేన శ్రేణులు నినదించాయి. అన్న క్యాంటీన్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీడీపీ నేత వర్మ ఫొటో లేదు. దీంతో ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎవరి పార్టీ జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు హడావుడి చేశారు.ద

మరోవైపు ఈ కార్యక్రమానికి వర్మను ఆహ్వానించినప్పటికీ ఆయన దూరంగా ఉన్నారు. వేరే కార్యక్రమాలు ఉండటం వల్ల క్యాంటీన్ కార్యక్రమానికి తాను రావడం లేదని వర్మ తెలిపారు. మరోవైపు కార్యక్రమం ముగిసిన తర్వాత నాగబాబు కారు ఎక్కుతుండగా... జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే, నాగబాబు ఇవేమీ పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

పెన్ పవర్ డెస్క్:తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చక పదవి నుంచి తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ పెద్దింటి కుటుంబానికి చెందిన శ్రీనివాస దీక్షితులు వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. శ్రీనివాస దీక్షితులు పిటిషన్ పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు... టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. టీటీడీ ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ ఉద్యోగిగా విధులు నిర్వహించాలని శ్రీనివాస దీక్షితులుకు ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గెలుపుల్లో ప్రధాన పాత్ర పోషించారు. అయితే వీరందరినీ దృష్టిలో ఉంచుకున్న చంద్రబాబు, పవన్ ఇప్పటికే కొందరికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు కట్టబెట్టారు.

ఇప్పుడు మరికొన్ని పదవులకు నేతలను నియమించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఆ లిస్టును విడుదల చేశారు. తాజాగా 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలకు 31 పదవులు, జనసేనకు 6, బీజేపీకి ఒక స్థానం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలు మిగిలి ఉండటంతో వాటిని కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు. ఈ మేరకు కసరత్తులు చేయనున్నారు. తాజా జాబితాలో పేర్లు లేని నేతలు మిగిలిన పోస్టుల్లోనూ తమకు అవకాశం దక్కుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. బ్యాటరీ రూమ్ పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందని తెలిపారు. సచివాలయంలోని అన్ని బ్లాక్స్ ను పూర్తిగా తనిఖీ చేసి అగ్నిప్రమాదాల విషయంలో ఏమేరకు సురక్షితంగా ఉన్నాయో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి, ఆర్థిక మంత్రి ఉండే కీలక బ్లాకులో ప్రమాదం జరగడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## నూతన మైనింగ్ పాలసీతో సమస్యల పరిష్కారం

- మొదటి పేజీ తరువాయి

ప్లాంట్లు వస్తున్నాయన్నారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలున్నాయని చెప్పారు. వివిధ ఖనిజాల ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

పెన్ పవర్ డెస్క్:భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతను స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేసి రక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా పార్టీకి చెందిన నేతలంతా భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో ఒక కాంగ్రెస్ నేత ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం కాంగ్రెస్ నేతను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## సచివాలయంలో అగ్ని ప్రమాదం... ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

మీనా, ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ వివరించారు. ఈ సందర్భంగా ప్రమాదం ద్వారా జరిగిన ఆస్తి నష్టంపై అధికారుల వద్ద సీఎం ఆరా తీసినట్లు తెలుస్తోంది.

కాగా, సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేషీలు ఉన్న విషయం తెలిసిందే.

# పంచాయతీ వనరుల కేంద్రం సిద్ధం కావాలి..

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** జిల్లా ప్రధాన కేంద్రంలో ఏర్పాటుకాబోయే జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి సిద్ధం చేయాలని జిల్లా కలక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ గుత్తేదారుని ఆదేశించారు. స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ప్రక్కన రూ. 200 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం స్థలాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే జిల్లాలో వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ఉంటుందని, అదేవిధంగా ఇతర ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించు కోవచ్చని పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లకు కలెక్టర్ తెలిపారు. అందుకే వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించి అప్పగించాలని సూచించారు. ఏడాదిలోగా భవనం పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ, ఈ ఏడాది చివరి నాటికి భవనాన్ని నిర్మించి అందించాలని కలెక్టర్ గుత్తేదారుని ఆదేశించారు. తొలుత భవన నిర్మాణ స్థలాన్ని సందర్శించి, గదుల మార్కింగులను పరిశీలించిన ఆయన భవన నిర్మాణ వివరాలను సంబంధిత ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 8,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ కేంద్రాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆదేశించారు. పనుల్లో రాజీ పడవద్దని, శాస్వతంగా నిలిచేలా భవన నిర్మాణ పనులను చేపట్టాలని గుత్తదారుని కోరారు.

ఈ సందర్శన కార్యక్రమంలో జిల్లా కలక్టర్ తో పాటు పంచాయతీ రాజ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వి.సన్యాసిరావు, మండల ఇంజనీరింగ్ అధికారి గంటా చంద్రమౌళి, ఎస్.ఎస్. లాజిస్టిక్స్ కాంట్రాక్టర్ సురేష్, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం లో మా మద్దతు తుది నిర్ణయం పవన్ కళ్యాణ్.






### అధ్యక్షులు వారి అభిప్రాయమే కార్పొరేటర్ ల అభిప్రాయం

### జనసేన పీ.ఏ.సీ.సభ్యులు, గాజువాక ఇన్చార్జి కోన తాతారావు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయమే శిరోధార్యం

### త్వరలో కార్పొరేటర్లతో అధ్యక్షులు వారి సమావే శం

**విశాఖ దక్షణం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు తో జీవీఎంసీ కౌన్సిల్ మా విధానం ఉంటుంది. బిశెట్టి వసంత లక్ష్మి కామెంట్స్. పవన్ కళ్యాణ్ మాటకు మా కార్పొరేటర్లు నిలబడి ఉంటాం. జీవీఎంసీ కౌన్సిల్ అవిశ్వాసం పై బిన్న అభిప్రా యాలు లేకుండా ఒకే తాటి పై ఉంటాం. మొత్తం మా జనసేన పార్టీ మొత్తం కార్పొరేటర్లు మరి యు ఎక్సిఫిసియో మెంబర్లు కలిపి 14మంది ఉన్నాము మూర్తి యాదవ్ కామెంట్స్, వైసిపి కబంధ హస్తాలు లో చిక్కున్న జీవీఎంసీ కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉంది. టిడిఆర్ లో దోచుకున్న మేయర్, షాడో మేయర్ పై చర్యలు తీసుకుంటాం. విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వం సాధ్యం. జీవీఎంసీ లో అవి శ్వాసం పై మా 11 మంది కార్పొరేటర్లు జనసేన పవన్ కళ్యాణ్ దిశ నిర్దేశం నిర్ణయించుకున్నాం.

క్యాంప్ రాజకీయాలు కు మా పార్టీ దూరం. పవ న్ కళ్యాణ్ కలిసిన వెంటనే నిర్ణయం బయటపె డతాం. కందుల నాగరాజు కామెంట్స్. నగరపాల క సంస్థ ను అవినీతి తో నడిపిన వైసీపీ నాయ కులు పై కఠిన చర్యలు తీసుకుంటాం. దోపిడి చేసి దోచుకున్న నాయకులు కు బుద్ధి చెప్పే శక్తి కూటమి ప్రభుత్వం పై ఉంది. పార్టీ లో కొమ్ములా టలకు తావు లేకుండా మా నాయకుడు పవన్ కళ్యాణ్ మాట మా మాట. జీవీఎంసీ మేయర్ పీ ఠం పై అధిష్టానం మాటకి కట్టుబడి ఉంటాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పి.ఎ.సి సభ్య లు కోన తాతారావు, గోవిందరెడ్డి, ఉష పూర్ణశ్రీసు రేష్, సాదిక్ తో పాటు సౌత్ నియోజకవర్గపా యింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నా రు

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# లింగవరం నుండి గొడుగుమామిడి వరకు రోడ్డు పనులు ప్రారంభం



పెన్ పవర్

నరకప్రాయంగా లింగవరం నుండి గొడుగుమామిడి రోడ్డు

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఫిబ్రవరి 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీలో లింగవరం గ్రామం నుండి గొడుగు మామిడి వరకు గల రోడ్డుకు తారు వేయాలని ఆ రోడ్డు గుండ ప్రయాణించే గొడుగుమామిడి, పిప్పలదొడ్డి, నల్లబెల్లి, మోతికబంద గ్రామ ప్రజలు కోరుతున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డుకు కంకర వేశారని, అనంతరం బిల్లులు మంజూరు కాక పనులు ఆపేసినట్లు అప్పటి గుత్తేదారులు తెలిపారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంకర వేసి వదిలేయడంతో ద్విచక్ర వాహనదారులు అనేకసార్లు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అయ్యారని వాపోయారు. అనేకమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు గతంలో ఫిర్యాదు చేశామని అయినా రోడ్డు సమస్య పరిష్కారం కాలేదని, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలోనైనా తమకు రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ప్రజల రాకపోకలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గొడుగుమామిడి రోడ్డుకు తారు రోడ్డుగా మంజూరు చేస్తారని స్థానిక పేసా ఉపాధ్యక్షుడు కార్యదర్శి సిందేరి రాజు బాబు, సిదేరి కర్రయ్య పత్రికాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు.

మెటల్ వేసి వదిలేసారు బీటీ వెయ్యండి అని అభ్యర్థన

epaperpenpower.in
27 Feb 2025 - Page 3



### ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు కోటి యాభై లక్షలు

### దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఏప్రిల్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీలో గల లింగవరం నుండి గొడుగు మామిడి వరకు గల రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ కూటమి నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఫిబ్రవరి 27వ తేదీన "నరకప్రాయంగా లింగవరం నుండి గొడుగుమామిడి రోడ్డు" అంటూ పెన్ పవర్ పత్రికలో వార్తను ప్రచురించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళటం జరిగింది. పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు లింగవరం నుండి గొడుగుమామిడి వరకు రోడ్డు మంజూరు అయ్యి మళ్లీ రద్దు అయిందని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో సుమారు కోటి యాభై లక్షల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో అందరూ బాధ్యత తీసుకొని నాణ్యతగా రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ భీమరాజు, ఉప సర్పంచ్ గెమ్మెలి చిలకమ్మ, కూటమి నాయకులు మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, బిజెపి నాయకులు దుక్కెరి ప్రభాకర్, వైసీపీ సీనియర్ నాయకులు అరకు ఇర్మియ, పేసా గ్రామ కమిటీ సభ్యులు సెర్రేకి బాలరాజు, మాదిరి చంటిబాబు, సాగిన గౌరీ, కృష్ణారావు, రాజు, కర్రయ్య, గొడుగుమామిడి పిప్పలదొడ్డి వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# నందా గ్రామానికి రహదారి సదుపాయం కల్పించండి.

### రహదారి లేక అగచాట్లకు గురిఅవుతున్న జర్లంగి, తెలికిరాయి, గాథపాడు గిరిజనులు.









**అరకులోయపెన్ పవర్ 4:** మండలం ఇరగాయి గ్రామపంచాయతీ పరిధిలో నందా, తెలికిరాయి, జర్లంగి, గాథపాడు గ్రామలలో రహదారి సౌకర్యం లేదని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం, ఇరగాయి పంచాయతి కేంద్రంలో ప్రభుత్వ పనుల నిమిత్తం ప్రయాణించాలంటే రహదారిలేక సాహసం చేయవలసి వస్తుందని, శుక్రవారం, ఆదివారం వారపు సంతలలో గ్రామల్లో పండించిన కూరగాయలు కాలినడకతో నెత్తిన బరువు మోసుకొని వారపు సంతలో క్రయవిక్రయాలకు కాలినడకన వెళుతున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి నేటికీ సుమారు 78 ఏళ్ళు గడిచిన మా గ్రామానికి కనీసం రోడ్డు రహదారి సౌకర్యం లేదని, దీనస్థితిలో అడవి ప్రాంతంలో కనీస సౌకర్యం లేని పరిస్థితి మా గ్రామం ఉందని వారు విచారం వ్యక్తం చేశారు. ఐటిడిఏకు అధికారులు మండల అధికారులు ఒకవైపు పంచాయతీ అధికారులు ఉన్న సహదారి అభివృద్ధికి నోచుకోని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎం జన్మన్ యోజన గృహ నిర్మాణాలకు ముడి సరుకులు తరలించాలంటే అనేక అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నందా, జర్లంగి, తెలికిరాయి, గాథపాడు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి అనేకసార్లు ఫిర్యాదు చేశామని అయినా మా గ్రామా అభివృద్ధి కొరకు అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరగాయి సచివాలయ సిబ్బంది కూడా కనీసం మా గ్రామానికి సందర్శించలేదని ఆదివారం, శుక్రవారం వారపు సంతకు వెళ్లాలంటే కాలినడకన ప్రయాణం చేయవలసి వస్తుందని వారు తెలిపారు. పండించిన కూరగాయ పంటలు, పప్పు దినుసుల సరుకులు 30 కేజీలు తలపై నెట్టుకొని కిలోమీటర్లు నడిచి వెళ్ళవలసి పరిస్థితి వస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు రహదారి సౌకార్యం, గ్రామాల్లో మౌలిక సదుపాయం కల్పించాలని స్థానిక గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఎమ్మెల్యే గణబాబును చందనోత్సవానికి ఆహ్వానం పలికిన ఏఈఓ

**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** ఈ నెల 8వ తేదీన జరుగు శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం మరియు 30తేదీన జరుగునున్న స్వామివారి చంనోత్సవం (నిజరూపదర్శనం) ఉత్సవాలకులి

ప్రభుత్వ విప్, పచ్చిమ ఎమ్మెల్యే గణబాబుని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి నక్క ఆనంద్ కుమార్ లిఆహ్వానం పలికారు. ఈయనతో పాటు దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు105 ఫిర్యాదులు





**పాడేరు, పెన్ పవర్ ఏప్రిల్ 04** అల్లూరి జిల్లా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 105 వినతులు అందయని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, డి.ఆర్.ఓ కె. పద్మలత వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ లుగతంగి గ్రామానికి మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కె.లక్ష్మణరావు, ఎస్.భీమేశ్వరరావు వినతి పత్రం సమర్పించారు. గిరిజన ప్రాంతంలో వాటర్ ప్లాంటులు పెట్టి తాగునీటిని విక్రయిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని అటువంటి తాగునీటిని, తాగునీటి ప్లాంట్లను తనిఖీ చేయాలని ఆదివాసీ పరిషత్ ఉపాధ్యాక్షులు వంతాల నాగేశ్వరరావు ఫిర్యాదు చేసారు. చింతపల్లి మండలం లోతు గెడ్డ పంచాయతీ పరిధిలోని చెరపల్లి, మేడూరు, బందబయలు, లింగాచిగూడ, పిసిరి మామిడి, గొడ్లు మామిడి గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని సర్పంచ్ చింతర్ల సునీల్ కుమార్ వినతి పత్రంలో పేర్కొన్నారు. ముంచంగి పుట్టు మండలం రావిడిపుట్టు గ్రామం అంబేద్కర్ కాలనీకి విద్యుత్తు సౌకర్య కల్పించాలని గరం అర్జున రావు, పొంగి మన్మధరావు తదితరులు వినతి పత్రం అందజేసారు. జి.మాడుగుల మండలం గెమ్మిలి పంచాయతీ మద్దులబంద గ్రామస్తురాలు జాతీయ రహదారి విస్తరణలో తన కాఫీ తోటకు నష్టం వాటిల్లిందని నష్ట పరిహారం అందించాలని వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండలం లబ్బంగి పంచాయతీ చెక్ మరమ్మతులు చేపట్టాలని డి. మోహనరావు, డి.జగన్నాధం తదితరులు వినతి పత్రం అందజేసారు. అనంతరం ఇద్దరు డిగ్రీ విద్యార్థులు దివ్యాంగులు వంతాల ఓనోత్, వంజంగి మంజు ప్రియలకు ల్యాప్టాప్లను పంపిణీ చేసారు. ఇంటర్మీడియట్ ఉన్నత తరగతులు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు టచ్ ఫోన్లకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వికలాంగ సంక్షేమశాఖ సహాయ సంచాలకులు జె.మాధవి, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, ఐ.సి.డి.ఎస్ పి.డి ఎన్.సూర్య లక్ష్మి, ఐ.టి.డి.ఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇ.ఇ జి.డేవిడ్ రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ.ఇ జవహార్ కుమార్, ఎస్ ఎం ఐ.డి.ఇ.ఆర్.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలలో తాగునీటి సమస్య తలెత్తరాదు

- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** గిరిజన ప్రాంతాలలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఛాంబరులో పీఎం జన్ మన్, గిరి ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి సరఫరాపై ఆయా శాఖల అధికారులతో పీఓ సమీక్షించారు. పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన గృహాలను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యంగా చివరి దశలో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. ప్రభుత్వం బీసీ,ఎస్సిలకు రూ. 50,000/–లు, ఎస్టీలకు రూ. 75,000/–లు, పీవీటీజీలకు రూ. 1,00,000/–లు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన సంగతిని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలు జరిగే ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆ దిశగా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని పీఓ స్పష్టం చేశారు. వేసవి కావడంతో గిరి ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య ఉండరాదని, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, ఐటీడీఏ ఏపీఓ మురళీధర్,గృహ నిర్మాణ సంస్థ,గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక, ఉప కార్యనిర్వాహక,సహాయఇంజినీర్లు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలి..





- లౌకిక, మైనార్టీ శక్తులని వ్యతిరేకించాలి
- పార్వతీపురం మసీదుల వద్ద సిపిఎం ప్రచారం ..

**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్– 04,** మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నదని సిపిఎం పార్టీ వ్యాఖ్యానించింది. వక్ఫ్ సవరణ బిల్లు అమలుకు పార్లమెంట్లో ఆమోదం పొందిన దానిని వ్యతిరేకిస్తూ సిపిఎం పట్టణ కమిటీ,కురుపాం లో సీపీఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం బంగారమ్మ కాలనీ మరియు పాలకొండ రోడ్డులో ,కురుపాం శివ్వన్న పేట లలలో గల మసీదులలో కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు బంకురు సూరిబాబు, పడాల రాజశేఖర్ మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో మతోన్మాద శక్తులు తలపడుతున్నాయని, ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని తెలిపారు. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదని అన్నారు. బిజెపి దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకై బలపరచడంతో గురువారం పార్లమెంట్ సమావేశంలో ఈ బిల్లు ఆమోదం పొందిందని, టిడిపి జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని వాపోయారు. సిపిఎం పార్టీతో సహా మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని అన్నారు. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులను శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని గతంతో సుప్రీంకోర్టు తీర్పించినప్పటికీ, దానికి వ్యతిరేకంగా బిజెపి ఈ చట్టం చేయబడిందని ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. భారత రాజ్యాంగంలోని 25, 29, 30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడిందని, మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడనున్నాయని వివరించారు. లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టబడతాయని, ఇతర మతాలవాళ్లను వక్ఫ్ బోర్డు సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నదని, ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడిందని, కావున లౌకిక, మైనారిటీ శక్తులన్ని సమైక్యంగా ముందడుగు వేయాలని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి ప్రతిఘటించాలని కోరారు.

# కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గారు..






**కురుపాం , పెన్ పవర్, ఏప్రిల్–04,** కురుపాం మండలం, గొటివాడ పంచాయతీ, నేరేడువలస గ్రామంలో స్వార్డ్ సంస్థ డైరెక్టర్ బి దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ,కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి విచ్చేసి కుట్టు మిషన్ లు పంపిణీ చేపట్టారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళలకి ఉచితంగా కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం. ఈ కుట్టు మిషన్ ల ద్వారా మహిళలకి కుటుంబ పనులతో పాటు, ఆర్థికంగా ఎదుగుదలకు వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు బతుకుటకు ఎంతో ఉపయోగపడుతుంది. సమాజంలో గౌరవం కూడా పెరుగుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేస్తున్నటువంటి స్వార్డ్ సంస్థ వారికి అభినందనలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు గిరిజన యువతీ యువకులకు మరియు మహిళలకు స్వార్డ్ సంస్థ వారిని తెలియపరిచారు. మహిళలు స్వయంగా ఉపాధి పొందే విధంగా స్వార్డ్ సంస్థ ద్వారా వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ రమణమూర్తి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుకేష్ చంద్ర పండా, సర్పంచ్, ఉప సర్పంచ్, స్వార్డ్ సంస్థ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 లీటర్ల నాటు సారా స్వాధీనం

:ఇద్దరి పై కేసు నమోదు...



**కురుపాం/ జియ్యమ్మవలస,పెన్ పవర్, ఏప్రిల్–4.** కురుపాం ప్రోహిహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరి వ్యక్తుల నుంచి 40 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పి. శ్రీనివాసరావు,ఎస్.ఐ.రాజ శేఖర్ తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు జియ్యమ్మ వలస మండలం చిన్నమేరంగి గ్రామంలో దాడులు నిర్వహించగా రాజోలు అప్పలస్వామి అనే వ్యక్తి వద్ద 20 లీటర్లు నాటు సారా, బొమ్మాళి సుందరమ్మ వద్ద 20 లీటర్లు నాటు సారా క్యాన్ల తో ఉన్నట్లు గుర్తించామని ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సారా విక్రయాలు,అక్రమ మద్యం విక్రయాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ ప్లీజ్ ...!

- వృద్ధులు, వికలాంగులు, గర్భిణీల కోసం రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం కల్పించండి
- రైల్వే స్టేషన్ కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం జనరల్ పార్కింగ్ స్థలాన్ని కేటాయించండి
- రైల్వే స్టేషన్ ముందు పార్కు చేసిన వాహనాలకు గొలుసులు, తాళాలు, ఫైన్లు, కేసులు లేకుండా చూడండి
- రైల్వే స్టేషన్ మాస్టర్ ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్–4,** పార్వతీపురం రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, మామిడి చంద్రకుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు రైల్వే స్టేషన్ మాస్టర్ పోలా శ్రీనివాస్ రావు దృష్టికి ప్రయాణికుల సమస్యలను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ సౌకర్యం లేకపోవడం వల్ల వృద్ధులు, గర్భిణీలు, వికలాంగులు తదితరులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి రైల్వేస్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే

పార్వతీపురం రైల్వే స్టేషన్ వద్ద వాహనాలు పార్కు చేస్తే వాహనాలకు గొలుసులు తాళాలు, ఫైన్ లు, కేసులు తదితరవి వేస్తున్నారని స్టేషన్ మాస్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రైల్వే స్టేషన్ కు తమ వారిని డ్రాప్ చేయడానికి, రిసీవ్ చేసుకోవడానికి, రిజర్వేషన్ల కోసం, రైళ్ళ సమాచారం తెలుసుకునేందుకు వచ్చినవారు తమ వాహనాలను తాత్కాలికంగా కొద్ది సమయం స్టేషన్ ముందు ఉంచితే ఇటీవల ఆయా వాహనాలకు గొలుసులతో తాళాలు వేసి, ఫైన్లు వేసి, ఆపై కేసులు పెడుతున్నట్లు పలువురు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. రైల్వే స్టేషన్ ముందు జనరల్ పార్కింగ్ లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా వస్తున్న అలవాటు ప్రకారం రైల్వే స్టేషన్ ముందు పార్కు చేస్తున్నారన్నారు. అటువంటి వారి వాహనాలకు తాళాలు, ఫైన్లు, కేసులు వేయకుండా చూడాలన్నారు. కొద్దిసేపు పనుల నిమిత్తం వచ్చినవారు పెయిడ్ పార్కింగ్లో తమ వాహనాలను ఉంచలేరు అన్నారు. కాబట్టి జనరల్ పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలన్నారు. జనరల్ పార్కింగ్ స్థలాన్ని కేటాయించకుండా, స్టేషన్ ముందు పార్కు చేసిన వాహనాలకు ఇలా తాళాలు, ఫైన్లు, కేసులు పెడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే జనరల్ పార్కింగ్ స్థలాన్ని కేటగించేలా చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే రైల్వే స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వాటిని కంట్రోల్ చేయాలి అన్నారు. ఒడిశా నుండి నిబంధనలకు విరుద్ధంగా సరైన అనుమతులు బిల్లులు లేని సరుకులు దిగుమతి అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యం రవాణా జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. రైల్వే స్టేషన్లో పలుమార్లు గంజాయి పట్టుబడిన సంఘటనలు లేకపోలేదన్నారు. వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే స్టేషన్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, డిస్ప్లే బోర్డులు, సకాలంలో భోగీల సమాచారం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రైల్వే పోలీస్ అధికారి తో మాట్లాడి వాహన పార్కింగ్ కు స్థలాన్ని కేటాయించాలన్నారు. వీలైనంతవరకు ఫైన్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహనరావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో. పుస్తకాలు మరియు నోట్. పుస్తకాలు. పంపిణీ.





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 4 :** ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఇంటర్ కళాశాలలకు నోట్ మరియు.పాఠ్య పుస్తకాలు. పంపిణీ చెయ్యబడింది.దీనిలో భాగంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య మరియు నోట్ పుస్తకాలను స్థానిక ప్రిన్సిపాల్ శ్రీ శరగడం శ్రీనివాస్ రావు. విద్యార్థులకు అందజేశారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో విద్యాసంవత్సరం చివరికి కూడా పుస్తకాలు విద్యార్థులకు అందేవి కావని,ప్రస్తుతం ప్రభుత్వం దానికి భిన్నంగా చరిత్ర లో ఎన్నడూ లేని విదంగా విద్యాసంవత్సరం ప్రారంభం కాకుండా ముందుగానే పాఠ్య%ద%నోట్ పుస్తకాలు పంపిణీ చేసి ఈ రాష్ట్రంలో లో విద్యార్థుల అభివృద్ధి మరియు ఉజ్వల.భవిష్యత్ కు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని ఆయన పేపేర్కొన్నారు.రియు.విద్యార్థుల తరపున రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీలో గల ఎబులం గ్రామంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు మత్స్య రస విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథిగా పాల్గొని వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, జిల్లా వైసీపీ కోశాధికారి దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, వైసిపి నాయకులు నారాయణ, రామ్మూర్తి, నరేష్ గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన..

డాక్టర్ జగన్మోహన్..



**కురుపాం / కొమరాడ, పెన్ పవర్, ఏప్రిల్ –4,** వేసవి దృష్ట్యా ఆరోగ్యం పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చిన మార్కొ%శీ%డపుట్టి గ్రామంలో ఉపాధిహామీ వేతనదారులకు వడదెబ్బ,డీహైడ్రేషన్ లకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి అవగాహన కల్పించారు. వేసవి రీత్యా ఉష్ణోగ్రతల కారణంగా శరీరం నీరు,లవణాలు కోల్పోతుందని వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని లేకపోతే డీహైడ్రేషన్ తద్వారా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.నీరు,నిమ్మ రసం,మజ్జిగ,ఓఆర్ఎస్,కొబ్బరి నీళ్లు,ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న అవసరమైన ద్రావణాలు త్రాగుతూ ఉండాలన్నారు.పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు నీరు మొదలగు ద్రావణాలు వెంట తీసుకువెళ్లాలన్నారు.వడదెబ్బకు గురైతే తక్షణమే నిర్వర్తించాల్సిన కార్యాచరణ పై,మరియు ఓఆర్ఎస్ ద్రావణం వినియోగించే పద్ధతిపై సృజనాత్మక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.వడదెబ్బకు గురైన వ్యక్తిని దగ్గర్లో నీడ ప్రదేశానికి తీసుకువెళ్లి గాలి తగిలేలా చూసుకోవాలని,తడి గుడ్డతో శరీరాన్ని తుడిచి స్పృహలో ఉన్నప్పుడు నీరు,ఓఆర్ఎస్ త్రాగించాలన్నారు.అపస్మారక స్థితిలో ఉంటే ఆలస్యం చేయక దగ్గర్లో ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు.మధ్యాహ్నం,అధిక ఉష్ణోగ్రతలలో శ్రమతో కూడిన పనులు చేయరాదని,ఆహార నియమావళి పాటించాలని సూచించారు.అనంతరం వైద్య సిబ్బందితో కలిసి అక్కడ వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.ఆరోగ్య కేంద్రాలు,గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉండాలని,వేసవి సంబంధిత రుగ్మతలు గుర్తిస్తే తగు చికిత్స అందజేసి వివరాలు నమోదు చేసి జిల్లా ఆరోగ్య కార్యాలయానికి తెలియజేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ పరశు రా%శీ%పురంలో ఎఫ్.డి.పి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.శిరీష,పిహెచ్ఎన్ విజయకుమారి,డెమో సన్యాసిరావు,ఎపిడెమిక్ ఈవో సత్తిబాబు,ఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బి.సావిత్రి,వైద్య సిబ్బంది అనూష,పార్వతి,రమేష్,ఆశ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబులెన్సు లు వినియోగం లోకి తేవాలి..



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్–4,** ప్రముఖ నటులు సోను సూద్ జిల్లాకు ఇచ్చిన అంబులెన్సు లు వినియోగలోకి తీసుకుని రావాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు.సోను సూద్ మరొక సంస్థ అంబులెన్సు లు ఇచ్చి నెలలు గడిచిన వాటిని జిల్లా అధికార యంత్రాంగం వినియోగించక పోవడం సరైంది కాదని అన్నారు.తక్షణమే జిల్లా ప్రజల ఆరోగ్య సేవల కోసం అంబులెన్సు లను వినియోగం లోకి తేవాలని డిమాండ్ చేసారు.అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చలి వేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.ఐ టీ డి ఏ లో చలి వేంద్రం ఏర్పాటు చేసిన అధికారులకు ధన్యవాదములు తెలిపారు.

# తాండవ జంక్షన్ జీడి పిక్కల ఫ్యాక్టరీ మహిళలతో శక్తి యాప్ అవగాహన సదస్సు....





- బాల్య వివాహాలు తల్లి,బిడ్డకు శ్రేయస్కరం కాదు....
- సిఐ రేవతమ్మ...

**నాతవరం పెన్ పవర్ (ఏప్రిల్ 04):** మహిళలు బాల్య వివాహాలు,సైబర్ క్రైమ్స్ పై అవగాహన కలిగి ఉండాలని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ అన్నారు. శుక్రవారం మండలంలో గల తాండవ జక్షన్ వద్ద గల జీడిపిక్కలు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మహిళలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతమ్మ మాట్లాడుతూ ఆపద సమయాలలో మహిళలు, అమ్మాయిల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన శక్తి యాప్ గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని,ప్రతి మహిళ తమ ఫోన్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునిపోలీసుల సాయం పొందేలా చైతన్యవంతం అవ్వాలని సూచించారు. ఈ యాప్ ద్వారా హింసాత్మక ఘటనలు నుంచి మహిళలు రక్షణ పొందవచ్చు అని అన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని బాల్యవివాహాలు తల్లి బిడ్డకు శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా మొబైల్ ద్వారానే ఎక్కువ శాతం సైబర్ నరాలు జరుగుతున్నాయని, పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, వాటిపై మహిళలు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా మహిళలు బలవన్ మరణాలకు పాల్పడకుండా ఉండాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై.సిహెచ్ భీమరాజు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై గిరిజనలు అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి డీకే హిమబిందు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 4:** గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుకుమల్ల గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ లో భాగంగా వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో 102 మందికి వైద్యాధికారి ఆరోగ్య తనిఖీలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఆదివాసీలు జ్వరాలు, అతిసారా వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్నరన్నారు. గిరిజనులు వ్యాధి సోకిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. జ్వర బాధితులు కచ్చితంగా రక్తపరీక్షలు చేయించుకోవాలని, మలేరియా టైఫాయిడ్ నిర్ధారణ జరిగితే క్రమంగా మందులను వాడాలని ఆమె సూచించారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని, నాటు మందులు పసరు మందులకు అవకాశం ఇవ్వరాదని ఆమె తెలిపారు. గర్భిణులు విధిగా ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని,ప్రసవ సమయానికి పది రోజులు ముందే ఆసుపత్రిలో చేరాలని ఆమె తెలిపారు. వేసవి ప్రారంభం కావడంతో ప్రజలు వడదెబ్బ తగలకుండగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిశువుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి లవ కుమారి ఏఎన్ఎంలు సీత, మత్స్యకొండ పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి





**పాడేరు,పెన్ పవర్ ఏప్రిల్ 04.** అల్లూరి జిల్లా పి.వి.టి.జి గ్రామాలకు మంజూరు చేసిన మల్టీపర్పస్ భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఐ.టి.డి.ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు,వి.ఎస్. ప్రభాకరరావులు అన్నారు. శుక్రవారం ఐ.టి.డి.ఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ (విద్య) విద్యాశాఖ,ఐ.సి.డి.ఎస్, వైద్య ఆరోగ్యశాఖ,వెలుగు,గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్.మన్ కార్యక్రమంలో పాడేరు ఐ.టి.డి.ఏ పరిదిలోని పివిటిజి గ్రామాలకు 34 మల్టీపర్పస్ భవనాలు మంజూరయ్యాయని చెప్పారు. పాఠశాల భవనం, అంగన్వాడీ కేంద్రం,హెల్త్ సబ్ సెంటర్లు లేని పివిటిజి గ్రామాల్లో మల్టీపర్పస్ భవనాలను నిర్మిస్తున్నారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.60 లక్షల వ్యయం చేయడం జరుగుతుందన్నారు. మల్టీపర్పస్ భవనాల్లో సొంత భవనం లేని అంగన్వాడీ కేంద్రం,సబ్ సెంటర్ల పాఠశాల ప్రాథమిక పాఠశాలలను తరలించాలన్నారు. మల్టీపర్పస్ భవనాలకు పూర్తి స్థాయిలో విద్యుత్,తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఇ.ఇ.జి.డేవిడ్ రాజు,ఉప సంచాలకులు ఎల్. రజని,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు,ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్య లక్ష్మి,వెలుగు ఏపిఎం వి.ఎస్. ప్రసాద్ 11 మండలాల సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కిడారి సర్వేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేస్తాం

- పాడేరు కిడారి సర్వేశ్వరరావు ఘాట్ వద్ద ఘన నివాళి
- ముంచంగిపుట్టు మండల టీడీపి ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 04:** మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేస్తామని ముంచంగిపుట్టు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ తెలిపారు. అరకు మాజీ ఎమ్మెల్యే దివంగత కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతిని పురస్కరించుకుని అల్లూరి జిల్లా కేంద్రంలో గల కిడారి సర్వేశ్వరరావు ఘాట్ వద్ద రాష్ట్ర జిసిసి చైర్మన్, స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు తనయుడు కిడారి శ్రావణ్ కుమార్ తో కలిసి శుక్రవారం ఘన నివాళులర్పించారు. కేఎస్ఆర్ ఘాట్ వద్ద ఐదు నిమిషాలు మౌనం పాటించి, జోహార్ సర్వేశ్వరరావు, అమర్ రహే సర్వేశ్వరరావు, కిడారి ఆశయాలు సాధిస్తాం అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జగత్రాయ్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. దివంగత నేత కిడారి సర్వేశ్వరరావు గిరిజన ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన మరణం గిరిజన ప్రాంతానికి తీరని లోటని, ఆయన ఎప్పుడూ ప్రజా సంక్షేమ కోసం తపించేవారన్నారు. గిరిజన చట్టాలు హక్కులు పటిష్ట అమలకు పోరాటం చేసిన యోధుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి, టీడీపి ఆర్గనైజేషన్ సెక్రటరీ ఏ తిరుపతి, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ చిన్ని బాబు, సీనియర్ నాయకులు కె లైకోన్, గోపాల్, సహదేవ్, సత్యం, సూర్యనారాయణ, కృష్ణ, భాస్కర్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి రామాలయంలో ముహూర్తపు రాట





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4 :** చింతపల్లి మండల కేంద్రంలో స్థానిక రామాలయంలో ఈనెల 6 తేదీ జరిగే సీతారాముల కళ్యాణం కోసం పందిరి ముహూర్తపు రాట ఈరోజు ఉదయం ఎనిమిది గంట ల 30 నిమిషాలకు రామాలయ ఆలయ ధర్మకర్త మాదాబత్తుల సత్తిబాబు, ముత్యాలమ్మ జాతర ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు వారి ఆధ్వర్యంలో ముహూర్తపు రాట వేయడం జరిగింది భారీ ఎత్తున మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఏటా శ్రీరామ నవమి నిర్వహించే సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు స్థానిక ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు పెదిరెడ్ల బేతాళుడు, మాదాబత్తుల బాబురావు తదితరులు పాల్గొన్నారు

# సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందగలం

- సేంద్రియ వ్యవసాయం పర్యావరణానికి మేలు
- తహసిల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 4 :** సేంద్రియ వ్యవసాయం పర్యావరణానికి మేలని, సేంద్రీయ వ్యవసాయంతో ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించగలమని సేంద్రీయ వ్యవసాయం రైతులకు లాభదాయకమైన మార్గమని తహశీల్దార్,మరియు మండల సేంద్రియ వ్యవసాయ చైర్మన్ టి.రామకృష్ణ అన్నారు. శుక్రవారం జీకే వీధి మండలం చాపరాతి పాలెం గ్రామ రైతులతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై పలు సూచనలు, సలహాలు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే విధంగా రైతులను ప్రోత్సహించి పీఎం ప్రణామ్ పథకం ద్వారా సేంద్రియ వ్యవసాయంతో రైతులు సాధించే సాగు దిగుబడులు,లాభాల గురించి పథకం విశిష్టతల గురించి వివరించారు. ఆర్గానిక్ వ్యవసాయంతో పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం వలన కాలుష్యం ప్రమాదాన్ని తగ్గిస్తుందని,తద్వారా

సేంద్రియ వ్యవసాయం వల్ల నేల సారవంతం చేయడంలో సహాయపడుతుందనీ భూమిలోని జీవవైవిధ్యం పెరుగుతుందనీ వివరించారు. సేంద్రియ పద్ధతులతో పండించిన పంటలు రసాయన అవశేషాలు లేకుండా ఆరోగ్యకరంగా ఉంటాయనీ సేంద్రియ ఆహారం తీసుకోవడం వలన ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. గిరిజన ప్రాంతాంలో కాఫీ సాగు విస్తరణ ఎక్కువగా ఉందని కాఫి సాగులో ఆర్గానిక్ పద్ధతులు పాటిస్తే సేంద్రియ కాఫీకి మార్కెట్ లో ధర లభించి రైతులకు అధిక ఆదాయాన్ని అందిస్తుందనీ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహదేవ్, స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# పొత్తూరు కొండలరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొత్తురు కొండలరావును తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పరామర్శించారు. కొండలరావుకు ఇటువలె ప్రమాదం జరిగి కాలుకు గాయం అయింది. విషయం తెలుసుకున్న గిడ్డి ఈశ్వరి ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కలి రమేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు మురళి కోటేశ్వరరావు, చింతపల్లి,జి కే వీధి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




సిపిడిఓ జి వెంకట రమణి




**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4 :** చింతపల్లి మండల స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, నేడు 4తేది కిషోర్ వికాసం మరియు మొదటి శుక్రవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికలకు అవగాహన నిర్వహించడం జరిగింది. ఏ టి డబ్ల్యూ ఓ జయలక్ష్మి,ప్రధానోపాధ్యాయులు, సిడిపిఓ జివి రమణ, మొదలగు వారు పాల్గొని కిషోర్ బాలికలకు మానసిక శారీరక అవగాహన, వృత్తి విద్యల నందు పరిపూర్ణత ఎలా సాధించాలో, బాల్య వివాహల వల్ల ఎటువంటి నష్టాలు జరుగుతాయో అవగాహనతో కూడిన ర్యాలీని నిర్వహించడం జరిగింది.

అవగాహన కార్యక్రమంలో సిడిపిఓ జివి రమణ, ఏ సి డి పి ఓ ఎం.రామలక్ష్మి, సూపర్వైజర్స్ కె.విజయ కుమారి, షేక్ గౌహరున్నిసా,

పి అప్పల నర్సమ్మ, ఎస్ గౌరీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రఘునాథ్ మరణం టిడిపికి తీరనిలోటు

- రఘునాథ్ కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేసిన టిడిపి నేతలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 04.** మండల టిడిపి సీనియర్ నాయకులు తాంగుల రఘునాథ్ మరణం పార్టీకి తీరని లోటని టిడిపి మండల కార్యదర్శి కొంతేరి జగత్రాయ్, క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్నిబాబు తెలిపారు. మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ, వనుగుపుట్టు గ్రామంలో తాంగుల రఘునాద్ సంస్మరణ దినం (దినకార్యం)లో పాల్గొని కుటుంబ సభ్యులకు బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు, కొంత ఆర్థిక సాయాని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక గొప్ప సీనియర్ నాయకుని పార్టీ కోల్పోయిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ఏ అవసరం వచ్చిన పార్టీ నాయకులకు సంప్రదించాలని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పనసపుట్టు పంచాయతీ ఉప సర్పంచ్ డి చిరంజీవి, బూత్ ఇంచార్జ్ టి బలరాం, నాయకులు కె రామరాజు, జె భాస్కర్, గ్రామస్తులు కె సీతమ్మ, కె రఘునాద్, టి పొదలం, టి మహదేవ్, టి పూర్ణచందర్,టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

● ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఏప్రిల్ 4: తాగునీటి సమస్య గురించి మండల పరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆయన ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ నెంబర్ 9550979772 ఈ నెంబర్ కి ఫోన్ చేసి త్రాగునీటి సమస్య ఎక్కడుంటే ప్రజలందరూ కూడా తెలియజేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా త్రాగునీటి సమస్య గ్రామాల్లో వచ్చినట్లయితే కార్యదర్శి బాధ్యత తీసుకోవాలని,అదేవిధంగా కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా డైలీ త్రాగునీటి సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సమస్యల్ని వారికి ఇచ్చినటువంటి ప్రొఫార్మర్ల లో పూర్తి చేసి డైలీ రిపోర్ట్స్ పంపించాలని తెలిపారు. కావున ప్రజలు తాగునీటి సమస్య ఎక్కడ ఉన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

## ఘనంగా శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవ రాట

● ఈ నెల 11 నుండి 15 వరకు శ్రీ పోలమాంబ అమ్మవారి పంచమి రాత్రి మహోత్సవాలు





స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 4:జీవీఎంసీ,9 వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి పంచ రాత్రి జాతర మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు అమ్మవారి పండగ రాట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కరమాని వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 11 నుంచి 15 వరకు ఘనంగా నిర్వహించుటకు అమ్మవారీ ఉత్సవ రాట వేయడం జరిగిందని,ఐదు రోజులపాటు అమ్మవారికి అభిషేకములు , ప్రత్యేక పూజలు,రాత్రి 7 నుండి ప్రతిరోజు సంస్కృతిక కార్యక్రమాలు,15 న అమ్మవారి పండుగ (పరస ),రాత్రి 8 గంటలకు అమ్మవారి మాలలు ధరించిన భక్తులచే అగ్నిగుండం తొక్కుట, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా వాలంటరీలను ఏర్పాటు చేశామని,ఎండల తీవ్రత కారణంగా ఆలయనికి వచ్చే భక్తులకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు , ఆలయ కోశాధికారి కంచు మూర్తి శ్రీను (పోలమాంబ శ్రీను ),బమ్మిడి మహేష్, రొంగలి కృష్ణ,సీర వినయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కు ఆప్రత్యేకంగా "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించిన జిల్లా ఎస్పీ

● పోలీసు సిబ్బంది సమస్యల పట్ల సానుకూలం గా స్పందించి

● సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న

● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 4 :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఏప్రిల్ 4న జిల్లా పోలీసు కార్యా లయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సి బ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి,పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేప ట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిం దల్, మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సం క్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరు లోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన,శాఖా పరమైన సమస్యలను తెలుసుకొని,వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేం దుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# అల్లూరి జిల్లా లో పోలీసు అధికారులుతో నెలవారీ నేర సమీక్ష



పాడేరు,పెన్ పవర్ ఏప్రిల్ 04.అల్లూరి జిల్లా,జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ ఆద్వర్యంలో పాడేరులో ఉన్న పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఉన్న పోలీసు అధికారులు తో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు.చాలా కాలంగా విచారణలో ఉన్న కేసుల గురించి తెలుసుకొని తగు సూచనలు సలహాలను పాటించాలని జిల్లా ఎస్.పి వివరించారు,స్టేషన్ కు వచ్చే పిర్యాదిదారులతో మర్యాదగా ప్రవర్తించాలని,వారికి తగు భరోసా ఇవ్వాలని,త్వరగా దర్యాప్తు చేసి ఛార్జి షీట్లు కోర్టులో ఫైల్ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్యూ వెంటనే అమలు చేయాలని ఎన్.బి.డబ్ల్యూ టీంలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అమలు చేయాలని,గంజాయి కేసుల్లో పరారిలో ఉన్న ముద్దాయిలను అరేస్ట్ చెయ్యాలని. ఆర్.ఎఫ్.ఎస్.ఎల్,పి.ఎం ఊండ్ సర్టిఫికెట్స్ తీసుకుని కేసులు దర్యాప్తు పూర్తి చెయ్యాలని,డ్రోన్లుతో విశృతంగా వినియోగించి గంజాయి సాగు రవాణా అరికడతు డైనమిక్ చెకింగ్ చేపట్టాలని,మత్తు పదార్థాలు, సైబర్ నేరాల శక్తి యాప్ గురించి విశృతంగ గ్రామాల్లో విద్యా సంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు,ముఖ్యమైన ప్రదేశాలులో కూడలిలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా ప్రజలకు వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని,నేరాలు జరగకుండా క్రైం టీం ల తో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలని,ప్రక్క రాష్ట్రాల్లో మావోయిస్టులు కదలికలు ఎక్కువగా ఉన్నందున పోలీస్ స్టేషన్ల భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు కదిలికలు దృష్ట్యా రోడ్లు కల్వర్టులు విస్తృతంగా బాంబ్ డిస్పోజల్ టీంతో తనిఖీలు చేయాలని, మావోయిస్టులు కదలికలు గూర్చి ఇన్ఫర్మేషన్ సేకరించి పై అధికారుల సూచనల మేరకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు,మిలిషియా మావోయిస్టులు ఎక్కువగా సరెండర్ అవ్వుతునందున ఎవరైనా లొంగిపొతె వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు సహాయ సహకారాలు అందిస్తామని గ్రామాల్లో అవగాహన కల్పించి భరోసా కల్పించాలని సూచించారు. ఈ సమీక్షలో ఎడిషినల్ ఎస్.పి (అడ్మిన్) కూనిబిల్లి ధీరజ్, ఏ.ఎస్.పి చింతపల్లి,నవ్ జ్యోతి మిశ్రా,రంపచోడవరం డి.ఎస్.పి,జి.సాయి ప్రశాంత్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సంజీవరావు,ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయిడు జిల్లాలో ఉన్న పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాను సేంద్రీయ జిల్లాగా మార్చడమే లక్ష్యం

డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు జాహ్నవి



చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 04 :- అల్లూరి సీతారామరాజు జిల్లాను2026-27 పర్యావరణహిత వ్యవసాయ మోడల్ జిల్లా(సేంద్రీయ జిల్లా)గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు జాహ్నవి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, రైతు సాధికారత సంస్థ, ఏపీ సీఎన్ఎఫ్, వెలుగు అలాగే మండల పరిషత్తు అధికారుల సేంద్రీయ వ్యవసాయ ప్రణాళిక సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి యు శ్రీనివాస్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మరియు వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసు లతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025%-%26 ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళిక తయారీలో భాగంగా 2026%-%27 నాటికి అల్లూరి సీతారామరాజు జిల్లాను పూర్తిగా సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయ జిల్లాగాఅభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన ఈదిశానిర్దేశాలకుఅనుగుణంగా, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మార్గదర్శకత్వంలో ఈ సమావేశం నిర్వహించిన్నారు ఇందులో భాగంగా అన్ని సంబంధిత శాఖల అధికారులు, వ్యవసాయాన్ని పర్యావరణ హితంగా మార్చేలా రైతులకు అవగాహన కల్పించేందుకు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించడానికి, గ్రామ స్థాయిలో పని చేసే క్యాడర్లతో చర్చలు జరిపారు. రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మరింతగా ఆకర్షితులవేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నవధాన్యాల సాగు మట్టికి ఎంతో మేలు చేస్తుందనీ, అందుకే 32 రకాల దేశీ విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. తొలికరి వర్షాల సమయంలో ఇవి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో, స్థానికంగా ఉన్న వ్యవసాయ భూమిని ప్రదర్శన ప్లాట్గా (డెమో ప్లాట్) ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ఎఫ్ డివిజన్ ఇంచార్జ్ జె. వెంకటరమణ, ఐసిఆర్పిలు, విహెచ్ఎలు, వీఏఏలు, విఓఏలు, విఓఓబిలు, చింతపల్లి యూనిట్ ఇంచార్జ్ కొర్ర మోహన్ రావు, అన్నవరం యూనిట్ కిల్లో మోహన్ రావు, సుభద్ర, ఆనందరావు, కాసులమ్మ, రంగారావు, ఆదినారాయణమ్మ, సూర్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మన్యంలోటిడిపిపార్టీనాయకుల పరిస్థితి అగమ్య గోచరం.



**పార్టీ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలో తమను గుర్తించడం లేదనిబాధపడాలో అర్థం కావడం లేదు.**

**తెదేపా మండల ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య.**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 4:-** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న మన్యంలో తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని తెదేపా సీనియర్ నాయకుడు, మండల ఉపాధ్యక్షుడు కిముదు లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ళు వైకాపా ప్రభుత్వంలో అష్ట కష్టాలు పడినప్పటికీ పార్టీ బలోపేతం, విజయమే లక్ష్యంగా కృషి చేస్తే, ఆ కృషి ఫలితంగా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11. నెలలు 20 రోజులు కావస్తున్నా, మన్య ప్రాంతంలో నాయకుల, కార్యకర్తల పరిస్థితి అప్పటి తీరుగానే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కష్ట కాలంలో కూడ పార్టీని నమ్ముకుని ఉన్నవారిని కాదని నేటికీ వైకాపా ప్రభుత్వంలో తమను ఇబ్బందులకు గురి చేసిన వారికే కూటమి ప్రభుత్వం పనులు కల్పించి వారినే ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సహకరించడం భాద కలిగిస్తోందన్నారు. తెదేపా ఆవిర్భావం నుంచి మన్య ప్రాంతం ఆ పార్టీకి కంచుకోటగా పార్టీ శ్రేణులు ఉన్నారన్నారు. నాడు చింతపల్లి నియోజక వర్గంగా ఉన్న సమయంలో తెదేపా అభ్యర్థిమొట్టడంసత్యనారాయణను రెండుసార్లు గెలిపించడంలోనూ, అదే క్రమంలో తెదేపా మిత్రపక్షమైన సీపీఐ పార్టీ అభ్యర్థి గొడ్డేటి దేముడు ను రెండుసార్లు గెలిపించుకోవడం లోనూ ఈ ప్రాంత తెదేపా శ్రేణులు చేసిన కృషి ఎనలేనిదన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా కృషి చేయడమే గాక ప్రాణం ఉన్నంత వరకు అదే పార్టీలో కొనసాగిన నాయకులు ఎందరో ఉన్నారన్నారు. పార్టీ కోసమే ప్రాణాలను సైతం అర్పించిన అటువంటి కుటుంబాలను ఆదుకోవలసిన అవసరం తెదేపా పై ఎంతైనా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా పైరవీలు చేసే వారినే నేటి నాయకులు నమ్ముతున్న పరిస్థితిని జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. అందరినీ కలుపుకుపోయే నాయకత్వాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పార్టీపై ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంతోషించాలో, తమను గుర్తించడం లేదని బాధపడాలో అర్థం కాని అయోమయ పరిస్థితిలో పార్టీ శ్రేణులు కొట్టుమిట్టాడు తున్నాయని, ఈ పరిస్థితిని అధిష్టానం గుర్తించాలని, ఇప్పటికైనా పార్టీ అధిష్టానం పెద్ద మనసుతో ఆలోచన చేసి పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించాలని, అదే క్రమంలో పార్టీ బలోపేతం కోసమే పరితపించి అదే పార్టీలో ఉంటూ మరణించిన నాయకుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన కోరారు.

# పంచాయితీల బలోపేతానికి కృషి -డిపిఓ డి శాంతా లక్ష్మి



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 4:**రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తుందని డిపిఓ డి శాంతా లక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని బొబ్బర్లంక పేరవరం రాజవరం ఉచ్చిలి గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నుండి చంపద కేంద్రాల ద్వారా గ్రామాల్లో ఉన్న చెత్తని తొలగించి వీటి ద్వారా సంపద సృష్టించుకోవచ్చని సూచించారు వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు సూచించారు ఆమె వెంట ఈఓపిఆర్డి చంద్రశేఖర్ కార్యదర్శి శివరామకృష్ణ కార్యదర్శులు ఉన్నారు.

## సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షకు ఉచిత శిక్షణ

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ,సాధికారిత అధికారి ఇ.అప్పన్న



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** జిల్లాలో వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు అభ్యర్డులకు సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షకు ఉచిత శిక్షణ కొరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఇ. అప్పన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఎస్సి పరీక్షకు ఆన్లైన్ ద్వారా శిక్షణా తరగతులను నిర్వహిస్తామన్నారు. డిఎస్సి పరీక్షకు ఆన్లైన్ ద్వారా శిక్షణకు ధరఖాస్తు చేయు అభ్యర్డులు డిగ్రీ మార్క్ లిస్ట్, కుల, ఆదాయ, స్థానికత తెలిపే ధ్రువీకరణ పత్రాలు, డిఎస్సికి ఎంపికైన అభ్యర్డులు టిఇటి (టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్) మార్క్ లిస్ట్ జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు ధరఖాస్తుతో జత చేయాలన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి కార్యాలయం, ఆర్సియం స్కూల్, రూం నెంబర్.8 మొదటి అంతస్తు, ఆర్టిసి బస్ స్టాండ్ ఎదురుగా,పార్వతీపురం మన్యం నందు సమర్పించవలెనని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్లు: 9701786751, 9700112711ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## 10న పండ్ల తోటల బహిరంగ వేలం

ఐటిడిఎ పి.ఓ అశుతోష్ శ్రీవాస్తవ..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** 2025-26 సం.రంకు గాను గుమ్మలక్ష్మీపురం మండలం సవర కోటపాడులో హెచ్.ఎన్.సి.ట ి.సి.ఫారంలో గల జీడిమామిడి, కొబ్బరి, సపోట, మామిడి పండ్ల తోటలు, కురుపాం మండలం రస్తా కుంటుబాయిలో జీడిమామిడి తోటకు సంబంధించి ఫలసాయం బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి గిరిజన రైతుల నుండి టెండరు దరఖాస్తులను కోరుతున్నట్లు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.దరఖాస్తును పథక నిర్వహణాధికారి, ఐటిడిఎ, పార్వతీపురం లేదా హెచ్.యన్.సి.టి.సి నర్సరీ, సవరకోటపాడు వద్ద రూ:200/-లు చెల్లించి పొందవచ్చని అన్నారు. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు గిరిజన రైతుల నుంచి దరఖాస్తు లను కార్యాలయపు పనిచేయు వేళలో స్వీకరించబడునని వివరించారు. వేలం 10వ తేదీ ఉదయం10.30 గం.లకు గిరిమిత్ర సమావేశ మందిరం,ఐ.టి.డి.ఎ. ప్రాంగణం, పార్వతీపురంలో జరుగునని తెలిపారు. ఏ కారణం తెలుపకుండా వేలం పాటను రద్దు చేయు అధికారం, అగ్రిమెంట్ ను సవరించు లేదా మార్పుచేయు అధికారం పోజెక్టు అధికారికి సర్వహక్కులు ఉన్నాయని అన్నారు. ఆసక్తి గల గిరిజన రైతులు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టండి !



**విశాఖ పెన్ పవర్ ఏప్రిల్ 4:** ఈనెల 11 న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ జయప్రదం చెయ్యాలని ప్రజానీకానికి సి.పి.ఐ పిలుపు !!
శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ !!!
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రధానిగా అధికారం చేపట్టిన నాటి నుంచి దేశం అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టింది. సామాన్యులు జీవించలేని స్థితి ఏర్పడింది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలకు హద్దు లేదు. అంతకుముందు రూ.70 ఉన్న పెట్రోలు రూ.112లకు, రూ. 52 ఉన్న డీజిల్ రూ.100కు పైగా పెరిగిందని తెలిపారు.
చంద్రబాబు సీఎంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన కీలకమైన హామీలేవీ అమలవడం లేదు. ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేల కింద ఇస్తామన్న తల్లికి వందనం, రైతులకు ప్రతి ఏటా ఇస్తామన్న రూ.20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా రూ.1500, నిరుద్యోగ భృతి రూ.3000 వంటి సూపర్సిక్స్లోని హామీలు ఎప్పటికి అవుతాయో చెప్పలేని స్థితి ఉన్నది. కొత్త పాలసీ రూపంలో ఊరూరా మద్యం ఏరులై పారుతున్నది. సీఎం హెరీదాలో చంద్రబాబు తొలి సంతకం చేసిన డిఎస్సీ పోస్టుల భర్తీ అనుమానాస్పదంగా ఉన్నది.
ఈ నేపథ్యంలో విప్లవవీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల వర్ధంతి మార్చి 23 నుండి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకూ దేశ వ్యాప్తంగా సిపిఐ వివిధ రూపాల్లో ప్రచార ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఏప్రిల్ 11న నగరంలోని జివిఎంసి, గాంధీ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభను తలపెట్టింది. ఈ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె. నారాయణ పాల్గొంటారు. ప్రజల్లో చైతన్యం నింపడం కోసం చేపట్టిన ఈ ప్రచార ఆందోళనలను విజయవంతం చేయాలని విశాఖ జిల్లా ప్రజానీకానికి సిపిఐ తరుపున పైడిరాజు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, కె సత్యనారాయణ, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్, ఎం మన్మధరావు, ఆర్ శ్రీనివాసరావు, సి ఎన్ క్షేత్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదానికి శ్రీరాముల దేవుడు చారిటబుల్ ట్రస్ట్ వితరణ

- ఇప్పటి వరకు 35 బియ్యం బస్తాలు అన్నప్రసాద వితరణకు ఇవ్వడం జరిగింది
- ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 4:** ఆరిలోవ గాంధీ నగర్ చెందిన శ్రీరాముల దేవుడు చారిటబుల్ ట్రస్ట్ చేసిన ప్రకటన మేరకు ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు ) శ్రీరామనవమి వేడుకల అన్నప్రసాదానికి 9 నుంచి 13 వ వార్డు వరకు సీతారామ కళ్యాణం లో అన్నదానాన్ని నిర్వహించే వారికి నాలుగు బియ్యం బస్తాలు చొప్పున ఇస్తామని తెలిపిన విషయం విదితమే. ఈ మేరకు శుక్రవారం ఈ ఐదు వార్డుల పరిధిలోని కొన్ని ఆలయాలకు నాలుగు బియ్యం బస్తాలు చొప్పున అందజేయడం జరిగింది .తొమ్మిదో వార్డు పరిధిలోని హనుమంతువాక భక్తతుకారం రామాలయం, అదే వార్డులోని పెద్దగదిలి సింహగిరి కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం, పదో వార్డ్ లోని ఇందిరానగర్ రామాలయం, 12వ వార్డు పరిధిలోని పెద్దగదిలి ఈశ్వరి దేవినగర్ ఆంజనేయస్వామి ఆలయం, అదే వార్డు లోని పెద్దగదిలి అన్నపూర్ణేశ్వరి శివాలయం, 11వ వార్డు పరిధిలోని చిన్నగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయం,13 వ వార్డు పరిధిలోని చిన్నగదిలి శ్రీ లలితా దేవి ఆలయం 4 బియ్యం బస్తాలు చొప్పున ఆలయ నిర్వాహకులకు స్వయంగా ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు స్వయంగా తీసుకొని వెళ్లి ఆలయాలవద్ద అందజేసారు.

## ప్రజలకు ఏ కష్టంరాకుండ చూసుకోవడమే నా ధ్యేయం.



**గుమ్మ లక్ష్మీపురం. 04 ఏప్రిల్ పెన్ పవర్ :** గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో శుక్రవారం నాడు నిర్వహించే క్రాస్ ప్రోగ్రాం లో భాగంగా, సుందరయ్య కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, శివాలయం వెనక పెంకుటిల్లు కాలనీ లలో ఉన్న నాలుగు బోర్లను, గ్రామ సర్పంచ్:- బొత్తాడ. గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో రిపేరు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున తాగునీటి సమస్య ఎదురవకుండా ప్రజలకు మంచినీటి సౌకర్యం అందించే విధంగా దృష్టిలో పెట్టుకొని, ఈ కార్యక్రమం ద్వారా రిపేర్ అయినటువంటి బోర్లను బాగు చేసి ప్రజలకు మంచినీరు సౌకర్యం అందించడమే నా ధ్యాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయం మెకానిక్ రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.

ఆలయ కమిటీ చైర్మన్ పెట్టెలి దాసుబాబు



**అరకులోయ పెన్ పవర్ 4 :** శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహెూత్సవ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు శుక్ర ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామి వారి కళ్యాణ మహెూత్సవ ఆహ్వాన పత్రికను స్థానిక శాసనసభ్యుడు రేగం మత్స్య లింగం చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరణ జరిగిందన్నారు. మత్స్య లింగం మాట్లాడుతూ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ దాసు బాబు మాట్లాడుతూ ఏప్రిల్ నెల ఏడో తేదీ నుంచి 11వ తేదీ వరకు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవాల అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఏడో తేదీన తొలి రోజు విశ్వక్సేన పూజతో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సివేరి బాలకృష్ణ , సీఐ హిమగిరి, ఎస్సై గోపాలరావు, టిడిపి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్ కమిడీ, ఎంపీటీసీ దురియ ఆనంద్, ఎంపీటీసీ శత్రు శత్రుగున్, భీమ్ రాజు, కొర్ర కామేష్, అప్పన్న, మోహన్, జనసేన ఇంచార్జ్ చిరంజీవి, మహదేవ్, అర్జున్ , రామారావు, వెంకటేశ్వర్లు, రంగ, కాపుగంటి కృష్ణారావు, కళ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రోత్సహిస్తూ జీవనోపాధులు పెరగాలి.





- ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి సాధించాలి
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 4 :** జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలతో ఉజ్వల భవిష్యతు ఉండబోతుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర వద్ద గల డా.వై.యస్.ఆర్.ఉద్యానవన కళాశాలలో ఖరీఫ్ పంటల సాగులో ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన పద్ధతులను అవలంభించి, లాభసాటి పంటల ద్వారా రైతులకు అధిక ఆదాయం సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. తద్వారా రైతులను ప్రోత్సహిస్తూ, వారి జీవనోపాధులు మెరుగుపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలో వరి పంటతో పాటు కంది, చిరుధాన్యాలు, నిమ్మబడ్డి వంటి వాటికి అనుకూలమని, కావున వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంతర పంటల దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా రాగి (రాగులు) పంటకు జిల్లాలో మంచి గిరాకీ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని, నూతన పద్ధతుల ద్వారా ఎకరాకు 10 క్వింటాళ్ల రాగులు దిగుబడి వచ్చేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. కాలానుగుణంగా పంటల మార్పిడి, పద్ధతులు ఉండాలని, అందుకు తగిన విధంగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు, ఎక్స్ పోజర్ విజిట్స్, కొత్త విధానాలు అవలంభించడం వంటి వాటిపై రైతులను చైతన్యపరచాలని అన్నారు. ఇందుకు ప్రతి గ్రామం నుంచి ఆసక్తి, ఉత్సాహం ఉన్న రైతును ఎంపిక చేసుకొని, ఆ రైతు ద్వారా గ్రామంలోని ఇతర రైతులకు అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా రైతులకు ఎప్పటికపుడు సమాచారాన్ని చేరవేయాలని, జూన్ మాసాంతంలోగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా సాగులో మెళకువలు, జీవామృతం వినియోగం, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ఇతర పథకాలు వంటి వాటిపై వీడియో, రాత పూర్వక సమాచారాన్ని వాట్సాప్ కు అనుసంధానిస్తామని కలెక్టర్ సూచించారు. %ూవీణా గ్రాతీవ వీశీఅంశీశీఅ ఐతీఎ హాష్ట్రశీషఱఅస్త్ర%)ను విస్తృతం చేయాలన్నారు. రుతుపవనాలకు ముందు తక్కువ నీటి సాంద్రతతో రసాయనిక పద్ధతులు లేకుండా విభిన్న పంటల శ్రేణితో బలమైన అంకురోత్పత్తిని రైతులు పొందవచ్చని, తద్వారా కరువు,చీడపీడలను పంటలు తట్టుకోగలవని, అలాగే అధిక దిగుబడి, ఆదాయం లభిస్తుందని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక అధికారులు కె. రాబర్ట్ పాల్, బి.మాధవి, డా. ఎస్.మన్మధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు సుధారాణి, కె.రామచంద్ర రావు, కేవికె శాస్త్రవేత్త శ్రీనివాసరాజు, ఇతర అధికారులు, మండల, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణ "పెళ్లి రాట "మహెూత్సవం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం ఏప్రిల్ 4 :** జీవీఎంసీ 87వ పరిధిలో గల కణితి కాలింగ వీధిలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభ య కోదండ రామాలయంలో శ్రీరామనము సం దర్భంగా శ్రీరాముల వారి పెళ్లిరాట ఘనంగా సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా నిర్వ హించారు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నా రు వారు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే శ్రీరామనవమి సందర్భంగా తెల్లవారి నుంచి శ్రీరామనము సందర్భంగా అభిషేకాలు పూజలు జరుగును అనంతరం శ్రీ సీతారాముల వారి లోక కళ్యాణ మహెూత్సవం జరుగునని అనంత రం భారీ అనుసమారాధన నిర్వహించబడును అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొనారు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్,ప్రగడ శంకర్రావు, బొడ్డ గోవిందా, దుగ్గపు దానప్పలు, కె.వి నారా యణ, బొడ్డ సన్యాసిరావు, ముద్దపు దామో దార్, బడగల రాము, బొడ్డ వెంకట సూరి, దాకా సత్తిబాబు, బొడ్డ సూరి, ప్రగడ అప్పలనాయు డు, ప్రగడ గోవిందరాజులు, ప్రగడ సన్యాసిరా వు, పూడి శ్రీను, రమేష్, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

## నూకాలమ్మ ఆశీస్సులుండాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 4:** నూకాలమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ అన్నారు. స్థానిక 20వ వార్డు సీతారాంపేటలో కొలువై ఉన్న నూకాలమ్మ జాతర మహెూత్సవాలను 20వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ రౌతు సోమరాజు ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు అందరి పట్ల ఉండి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉల్లింగల చిన్న , రౌతు సతీష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్త్రీ అధికార్ కేంద్రం ప్రారంభం

- మానవజాతిని నిర్మించి,నడిపించే మహిళలకు
- సంపూర్ణ భద్రత, భరోసా కల్పించాల్సిన బాధ్య త
- మహిళ ఆశ్రయ కేంద్రం ఏర్పాటు అభినందనీ యం
- చట్టాలను మహిళలు సద్వినియోగం చేసుకో వాలి
- కేంద్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 4 :** మానవజాతిని నిర్మించి, నడిపించే మహిళలకు సంపూర్ణ భద్రత, భరోసా కల్పించాల్సిన బాధ్య త ప్రతి పౌరుడి పైన ఉందని కేంద్ర మానవ హ క్కుల కమిషన్ సభ్యురాలు ఎస్.విజయభారతి అన్నారు. సిరిపురం వద్ద ఒక హెూటల్లో నిర్వహిం చిన స్త్రీ అధికార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.గృహహింస బాధిత మహి ళలకు బాసటగా నిలిచే స్త్రీ అధికార్ కేంద్రాని కేంద్ర మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి, నగర పోలీస్ కమిషనర్ శంకబ్ర త బాగ్చి తో కలిసి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యురాలు విజయ భారతి మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పిం చే విధంగా ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు కావడం అభినందనీయమని చెప్పారు. భారతదేశంలో మహిళలకు ఎంతో గౌరవం ప్రముఖ స్థానం క ల్పించే సంస్కృతి ఉందని, నేటి పరిస్థితులు పూ ర్తిగా భిన్నంగా ఉండడం విచారకరమని అన్నా రు. కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు.కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, మహిళలపై దాడులు పెర గడం తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయని చెప్పారు. నిత్యం తమకు 500కు పైగా ఫిర్యాదులు వస్తా యని, వీటిలో 100 వరకు మహిళలకు సంబం ధించినవే ఉంటాయని చెప్పారు.ప్రతి సంవత్స రం లక్షలాదిమంది మానవ అక్రమ రవాణాకు బాధితులుగా మారడం విచారకరమని చెప్పా రు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండ దం ఎంతో అవసరమని చెప్పారు.ఉత్తర భార తంలో తాను చూసిన అనేక కేసులు తన మన సును కలచివేస్తున్నాయని వివరించారు. ప్రతి వ్యక్తి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. మహిళలకు అవసరమైన హక్కులను, భద్రత ను రాజ్యాంగం కల్పించిందని వివరించారు. చ ట్టాలను వాటినీ నిర్వహించే వ్యవస్థలు ఉన్నా యని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి మాట్లాడుతూ విభిన్న సంఘటనలు నే పథ్యంలో, బాధితులుగా మారిన మహిళలు తమ వద్దకు వస్తుంటారని వారి సమస్యలు ఎంతో సున్నితమైనవని పలు ఉదాహరణలతో వివరించారు. వేధింపులు ఎదుర్కొంటున్న వారి కి కుటుంబం నుంచి కూడా సహకారం కరువు తోందని చెప్పారు. కేవలం భర్త నుంచే కాకుండా తమ పిల్లలనుంచి కూడా మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్న సంఘటనలు తన వద్దకు వ చ్చాయని చెప్పారు. ఇటువంటి వారికి ఆశ్రయం కల్పించే విధంగా స్త్రీ అధికార్ కేంద్రాన్ని ఏర్పా టు చేయాలని ఆలోచనను, నిర్వాహకులను అభినందించారు.బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్టనర్ పి.సి.దొరస్వామి మా ట్లాడుతూ గృహహింస బాధితులైన మహిళలకు తమ సంస్థలో ఉపాధి కల్పించడానికి తాము సిద్ధంగా ఉంటామని వారికి ఆర్థిక భరోసాను కల్పించే విధంగా తమ సంపూర్ణ సహకారం ఇస్తామని ప్రకటించారు. నగరాలలో ఇటువంటి కేంద్రాలు రావడం ఎంతో మంచిదని చెప్పారు.
స్త్రీ అధికార్ కేంద్రం నిర్వాహకురాలు, సామాజిక కార్యకర్త అనిత సకురు మాట్లాడుతూ త్వరలో ఈ కేంద్రాన్ని పరవాడ వద్ద ఏర్పాటు చేస్తున్నా మని, గృహహింస బారిన పడిన ప్రతి మహిళకు ఇక్కడ ఆశ్రయం కల్పిస్తామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి కేంద్రాలు 7 నుంచి 8 వరకు నెలకొల్పడం తమ తదుపరి లక్ష్యమని వివరించారు. గృహహింసకు లోనైన వారిని చేర తీయడం, అదే విధంగా ఆ కుటుంబాలను చక్క దిద్దడం కూడా తమ లక్ష్యమని వివరించారు.భా ర్యాభర్తలు స్నేహితులుగా ఉండాలని కోరారు.
హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవే త్త సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఒక రిని ఒకరు గౌరవించుకోవడం, అర్థం చేసుకోవ డం కుటుంబ వ్యవస్థలో ఎంతో ప్రధానమని చె ప్పారు. భారతీయ మూలాలు విలువైనవని, పురాణాలలో స్త్రీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించిన విధానాన్ని విపులీకరించారు.



# అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన డీఐజీ





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 4 :** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో డీఐజీ జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డి సి ఆర్ బి), స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి), పోలీస్ కంట్రోల్ రూమ్ (పిసిఆర్), జిల్లా పోలీస్ కార్యాలయం (డిపిఓ) విభాగాల్లోని రికార్డులను సమీక్షించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న విధులను సమగ్రంగా పరిశీలించి, పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు అందించారు. డీఐజీ పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన క్రమశిక్షణ, నూతన విధానాల అమలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లా పోలీస్ విభాగాలు తమ విధుల్లో మరింత సమర్థత, సమగ్రత పెంపొందించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, కార్యనిర్వాహక అధికారి ఏ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, గఫూర్, రమేష్, రామకృష్ణారావు మరియు ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి





**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 4 :** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి, కైలాసగిరిలోని ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) ప్రధాన కార్యాలయాన్ని వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఐజీని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మరియు డీఎస్పీ పి.నాగేశ్వరరావు పూల మొక్కలను అందించి ఆహ్వానించారు. అనంతరం, కైలాసగిరి పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన పరేడ్‌లో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో జరిగిన సెరిమోనియల్ పరేడ్, స్క్వాడ్రిల్, ఆర్మ్స్ డ్రిల్ కార్యక్రమాలను వీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వార్షిక తనిఖీల్లో ఆయుధాగారం, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం, డాగ్ స్క్వాడ్, విఐపి సెక్యూరిటీ, వెల్ఫేర్ విభాగాల రికార్డులను సమీక్షించారు. నార్కోటిక్స్ జాగిలం బన్నీ మత్తు పదార్థాలు కనిపెట్టినందుకు గాను రేంజ్ డీఐజీ జాగిలం బన్నీ మరియు వారి హ్యాండ్లర్ కు రివార్డు ప్రకటించారు. ఆయుధాల నిర్వహణ, వాహనాల పనితీరు, శిక్షణా ప్రమాణాలు, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర తనిఖీ నిర్వహించిన డీఐజీ భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం%శ్రీశీ% జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, సంజీవరావు, ఆర్.ఎస్.ఐ ఆదినారాయణ తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# వంటశాల, భోజనశాలను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 4 :** పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, ఇంద్రనగర్, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో వంటశాల మరియు భోజనశాలను పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ గణబాబు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు భోజన ప్లేటులు, వాటర్ బాటిల్స్ ను మరియు క్రీడల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు బహుతులును ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా ఇవ్వడం జరిగింది.

# కాకినాడ జిజిహెచ్ అభివృద్ధిపై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి

- పార్లమెంట్ జీరో అవర్ లో ప్రస్తావన
- ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన క్రింద అభివృద్ధి చేయాలని వినతి.



**కాకినాడ,పెన్ పవర్ ఏప్రియల్ 04 :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ఆరోగ్య ప్రదాయినిగా పేరుగాంచిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి( జిజిహెచ్) ను అభివృద్ధి చేసేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే పలుమార్లు ఆసుపత్రి వైద్యులు,సిబ్బందితో కలిసి జి జి హెచ్ ను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తాజాగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం లోక్ సభ జీరో అవర్లో కాకినాడ జిజిహెచ్ అభివృద్ధిపై ప్రస్తావించారు. అనేక దశాబ్దాలుగా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రాణదారంగా నిలవడంతో పాటు భవిష్యత్తు తరాలకు వైద్య నిపుణులను అందిస్తున్న రంగరాయ వైద్య కళాశాలకు బోధనా ఆసుపత్రిగా పనిచేస్తుందని తెలిపారు. కాకినాడ జి జి హెచ్ లో గత ఏడాది 8 లక్షల మంది ఔట్ పేషెంట్లకు, 70,000 మంది ఇన్ పేషెంట్లకు చికిత్స అందించడంతోపాటు, 45,000 శస్త్ర చికిత్సలు, 7 లక్షల ల్యాబ్ పరీక్షలు నిర్వహించిందని గుర్తు చేశారు. అయితే ఆసుపత్రిలో సాధారణ సేవలతో పాటు, కీలకమైన కార్డియాలజీ, అంకాలజీ, న్యూరో సర్జరీ వంటి ప్రత్యేక విభాగాలు ఉన్నప్పటికీ సిబ్బంది కొరత, ఆధునిక పరికరాల కొరత, సరైన వసతులు లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో క్యాన్సర్ చికిత్సలో రాష్ట్రంలోనే అగ్రగామిగా పేరుగాంచిన కాకినాడ ఆసుపత్రి నేడు వసతుల లేమితో రోగులకు ఆధునిక వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఆసుపత్రి అభివృద్ధి చెందకపోవడం, సరైన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో వైద్యులపై ఒత్తిడి పెరిగి తద్వారా రోగులకు, వైద్యులకు మధ్య అవాంతరాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీన్ని అధిగమించి, భవిష్యత్తులో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కాకినాడ జి జి హెచ్ ను ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన కింద అభివృద్ధి చేయడంతో పాటు ఆసుపత్రిని సంపూర్ణ క్యాన్సర్ చికిత్స కేంద్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు, తద్వారా ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చి పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాకినాడ జిజిహెచ్ లో అన్ని విభాగాలను అభివృద్ధి చేసి, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సమగ్ర నివేదికతో త్వరలో వ్యక్తిగతంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలుస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఇకపై స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 4 :** కాకినాడ జిల్లా కేంద్రంలో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని కాకినాడ అర్బన్ జాయిన్-1సబ్ రిజిస్ట్రార్ ఆర్.వి.రామారావు పేర్కొన్నారు.పైలట్ ప్రాజెక్టుగా కాకినాడ,అమలాపురం, రాజమహేంద్రవరం జిల్లా కేంద్రాలలో ఈ స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మిగిలిన ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎప్పటిలా ఆఫ్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని అన్నారు.కక్షిదారులు తేదీ, సమయం ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకుని నిర్దేశించిన సమయానికి వస్తే అర గంటలో రిజిస్ట్రేషన్ పూర్తయి, ఒరిజినల్ దస్తావేజులు ఇస్తారన్నారు. బుక్ చేసుకున్న సమయానికి కక్షిదారులు రాలేకపోతే అదే రోజున కార్యాలయ పనివేళల్లో వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చునని అన్నారు. అదే స్లాట్ బుకింగ్ మరుసటిరోజు ఉపయోగించుకోవడానికి రూ.200/-చలనా కట్టి పునరుద్ధరణ చేసుకోవచ్చునన్నారు.ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కక్షిదారులకు వేచి ఉండే సమయం ఆదా అవుతుందన్నారు. మిగిలిన సేవలు యధాతథంగా జరుగుతాయని తెలిపారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోండి.

**ఎమ్మెల్సీ రాజశేఖరంకు సి.వై.ఎఫ్ మూర్తిరాజు బృందం వినతి.**

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 4:**పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల వివిధ మతాలకు చెందిన వ్యక్తులు అనేకమైన వీడియోలు విడుదల చేస్తూ క్రైస్తవ సమాజాన్ని గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితికి

స్వస్తి పలకాలని మనవి చేస్తూ ఎంతో సున్నితమైన, భావోద్వేగమైన ఈ సమస్యను సోషల్ మీడియాలో కొంతమంది కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ వీడియోలు చేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంకు, కాకినాడ జిల్లా ఏ ఎస్పీ ఎం.జె.వి భాస్కరరావుకు సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు బృందం మంగళవారం వినతిపత్రం అందజేశారు. దీంతో ఎమ్మెల్సీ స్పందిస్తూ ప్రవీణ్ పగడాల మృతి చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కులమతాలకతీతంగా కలిసి జీవించాలన్నారు.ఈరోజుల్లో సోషల్ మీడియా ప్రజలను చాలా తప్పుదోవ పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ భావప్రకటన స్వేచ్ఛ ప్రకారం అందరూ అభిప్రాయాన్ని నిర్భయంగా తెలపవచ్చని కానీ కుల,మత ఉద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉండకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివైఎఫ్ అడ్వైజర్ కంభం అనిల్ జాన్సన్,సివైఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ దూదిపాల్ శ్రీనివాస్,ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, సివైఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వల్లూరి నానాజీ, పి జీవన్ పాల్, ఎస్ సామ్యూల్, కె జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# జూలై నెలాఖరుకి తాళ్ళూరు లిఫ్ట్ నుంచి నీరు పారుతుంది

● జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఏప్రిల్ 4:** గండేపల్లి మండలం తాళ్ళూరు లిఫ్ట్ నుంచి జూలై నెలాఖరుకి ఖచ్చితంగా నీరు పారుతుందని ఖరీఫ్ కి పంటలు వేసుకునేందుకు రైతులంతా సిద్ధంగా ఉండాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం గండేపల్లి మండలం మురారిలో ఎమ్మెల్యే నెహ్రూ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల తాళ్ళూరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గత సీజన్ లో నీరు పంటలకు అందే పరిస్థితి లేక పంటలు వేసుకోవద్దని తేల్చి చెప్పానన్నారు. అయితే దీనిపై సీఎం చంద్రబాబుతో 15సార్లుకు పైగా మాట్లాడి ఇరిగేషన్ మంత్రితో చర్చలు జరిపానన్నారు. ఇటీవల ఏవరో సోషల్ మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నెహ్రూ వల్లే తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయిందని వైసీపీ ప్రభుత్వంలో బ్రహ్మాండంగా ఉండేదని విమర్శలు చేస్తున్నారని అసలు తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ కి సమస్య ఏంటి, దానికి పరిష్కారం ఏంటో తెలుసా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. బడ్జెట్లో దీనికి నిధులు కేటాయించలేదని మాట్లాడుతున్నారని అసలు బడ్జెట్ ఎలా ప్రవేశ పెడతారో కూడా తెలియని వాళ్లు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. తాళ్ళూరు లిఫ్ట్ పై ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతున్నామని ఏదేమైనప్పటికీ జూలై నెలాఖరుకి నీరు పారుతుందని ఎమ్మెల్యే నెహ్రూ స్పష్టం చేశారు. బటన్ నొక్కితే అభివృద్ధి జరగదు. గత ఐదు సంవత్సరాల్లో చేసిన సంక్షేమం అంతా లెక్కేస్తే కూటమి ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ అంతా కూడా లేదు. సూపర్ సిక్స్ లో ప్రాధాన్యత బట్టి ఒక్కోదాన్ని అమలు చేస్తూ వస్తున్నాం. ఉచిత మూడు సిలెండర్లు ప్రారంభించాం. మే నెలలో బడులు తెరిచేనాటికి ప్రతీ ఒక్క తల్లి ఖాతాలో వందనం చేరుతుంది. వచ్చే మార్చికి నిరుద్యోగ భృతి అమలు చేస్తాం. జగన్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు స్మశానంలా కనిపించేది. ఇప్పుడు వెలుగు విరజిమ్ముతు పనులు పరుగులు పెడుతున్నాయి. నిరసనలు, నిరాహార దీక్షలు కాకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తే జగ్గంపేట నియోజకవర్గంలో పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ముందుకొస్తారని దీని వల్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు.

## శాసన సభ్యులు వారి చేతుల మీదుగా టోర్నమెంట్ పోస్టర్ రిలీజ్



**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్: 4:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం
ఏప్రిల్ 14 అంబేద్కర్ గారి జయంతి సందర్బంగా లింగపాలెం మండలం వేములపల్లి గ్రామం లో క్రికెట్ (టెన్నిస్ ) టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది,అందులో భాగంగా గౌరవ శాసన సభ్యుల వారి చేతుల మీదుగా టోర్నమెంట్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లింగపాలెం మండల అధ్యక్షులు గరిమెళ్ల. చలపతి, నత్తా నాగేంద్ర మరియు యువత పాల్గొన్నారు.

## ఆంథోనీ నగరం వద్ద కూలీలు ఆటో బోల్తా





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్: 4:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఆందోనినగరం వద్ద కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడి గాయాలు.మన సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణ లోని దిద్దుపూడి గ్రామానికి చెందిన కూలీలు చింతలపూడి మండలం వెలగలపల్లి లో కె. యమ్. ఆర్ మొక్కజొన్న ఫ్యాక్టరీలో రాత్రివేళ పనికి వెళ్లి ట్రక్ ఆటోలో తిరిగి వస్తుండగా ఆటో పంచర్ కావడంతో ఉదయం ఐదు గంటల ప్రాంతంలో ఆంథోనీ నగర్ వద్ద అదుపుతప్పి బోల్తా పడటంతో పది మంది మహిళా కూలీ లకి గాయాలైనాయి
చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు వెంటనే ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు అప్రమత్తమై వైద్యం అందించిన పిమ్మట కనపర్తి లక్ష్మి(35) అనే మహిళ కు మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించడం జరిగింది,మిగతా క్షతగాత్రులంతా క్షేమంగానే వున్నారని హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవా,భారతి తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



● సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నెహ్రూ

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఏప్రిల్ 4:** గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బాలమ్మ గుడి వద్ద నుంచి హైస్కూల్ వరకు ఉపాధి హామీ నిధులు రూ. 1.50కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. టీడీపీ గండేపల్లి మండల యువ నాయకులు, మురారి ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ హాజరై ముందుగా శిలాఫలకం ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం నడుచుకుంటూ హైస్కూల్ వరకు వెళ్లారు. ఎమ్మెల్యే నెహ్రూకు విద్యార్థుల పూలతో ఘన స్వాగతం పలికి థ్యాంక్ యు ఎమ్మెల్యే సార్ అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగ్గంపేట నియోజకవరంలోని రూ.25కోట్ల తో సీసీ రోడ్లు గండేపల్లి, జగంపేట, కిర్లంపూడి మండలాల్లో వేయడం జరిగింది. 80 శాతం పనులు పూర్తయ్యాయి మిగతా పనులు ఈ వారంలో పూర్తవుతాయి. అలాగే బీటీ రోడ్లు రూ. 5.30కోట్లతో మూడు మండలాలకు సంబంధించి వేయడం జరుగుతుంది. నియోజకవర్గంలోని ఆర్అండ్ బి రోడ్లు అభివృద్ధి చేయడం జరిగింది. తంటికొండ వెంకటేశ్వరస్వామి గుడికి రూ. 3.75కోట్లతో గోకవరం నుంచి వెంకటేశ్వరుని ఆలయం వరకు సిమెంట్ వేశామని అక్కడి నుంచి అభివృద్ధి ప్రారంభమైందన్నారు. అలాగే మల్లేపల్లి నుంచి ఎన్టీరాజాపురం వెళ్లే రోడ్డు, గండేపల్లి కొత్తపేటలో నిర్మించిన రోడ్డు, సుబ్బయమ్మపేట రోడ్డును ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాతి బుజ్జి, టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుంకవిల్లి రాజు, అడబాల భాస్కరరావు, కుంచే రాజా తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ కు సిపిఎం వ్యతిరేకం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 4:**బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిన వక్ఫ్ చట్ట సవరణ ను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబురావు అన్నారు. ఈ చర్య దేశ లౌకిక వాదానికి విఘాతం కలిగించడమే కాక దేశాన్ని మతరాజ్యంగా మార్చే చర్యలుగా ఆయన అభివర్ణించారు. ఈ చర్యలను అడ్డుకోవాలని పట్టణంలోని లౌకిక వాదులను ఆయన కోరారు. ఈ మేరకు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బ్రిడ్జి సెంటర్లో నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి భారతదేశం లోని అన్ని మతాల కు భారత రాజ్యాంగం కల్పించిన సదుపాయాలను దెబ్బతీసేందుకు రాజ్యాంగాన్ని మార్చేందుకు అనేక ప్రయత్నాలు సాగిస్తుందన్నారు. దేశంలోని మైనార్టీలపై మత దాడులను సాగించేందుకు ప్రోత్సహిస్తు న్నారని అన్నారు. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు లౌకిక వాద విధానానికి నష్టం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం 25 ,29 ,30 నిబంధనలు మార్పు చేయడం ద్వారా దేశంలోని మైనారిటీలపై దాడిని పార్లమెంటు వేదిక గా సాగిస్తున్నారన్నారు. వాటిలో భాగంగా బుధవారం పార్లమెంటులో ఆమోదానికి పెట్టిన వక్ఫ్ చట్ట సవరణ అన్నారు. ఈ చట్ట సవరణకు రాష్ట్రంలోని తెలుగుదేశం , జనసేన పార్టీలు బిజెపికి వంత పాడి దేశ లౌకికవాదానికి నష్టం చేశాయన్నారు. ఈ సభలో సిపిఎం నాయకులు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, పొన్నగంటి దుర్గారావు పోతుశ్రీను. వెంకన్న నాగేంద్ర పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్కు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భూమి పూజ



**పెదపాడు, పెన్ పవర్, ఏప్రిల్:4:**ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కొనంకి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు అనంతరం నూతన విద్యుత్ సబ్ స్టేషన్కు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భూమి పూజ నిర్వహించారు
ఈ కార్యక్రమం లో జిల్లా విద్యుత్ శాఖ సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ సాల్మన్ రాజు, డి.ఈ అంబేద్కర్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో సింధూరపూజ



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఏప్రిల్ 4:** గండేపల్లి మండలంలో మల్లేపల్లి గ్రామం జాతీయరహదారి పక్కన వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం కమిటీ సభ్యులు దార్లంక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చింతా అరుణకుమారశర్మ వేదమంత్రోచ్చారణల నడుమ సింధూర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తెమ్మనబోయిన జయ, చెల్లూరి శ్రీను, తెలగరెడ్డి భద్రరావు, అక్కిరెడ్డి ప్రసాద్, పెట్టె వీరబాబు దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారికి సింధూరపూజ చేశారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను, ఎంపీటీసీ వీరబాబు, తెలగరెడ్డి భాస్కరరావు, పిల్లా సత్తిబాబు, మాజీ సర్పంచ్ గ్రంధి నాగసుబ్రహ్మణ్యం, మురళి, తెలగరెడ్డి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఐటీడీఏ పీవో...

● కట్టా సింహాచలం..





**దేవీపట్నం,పెన్ పవర్,ఏప్రియల్4:** మండలంలో గొందూరు గ్రామంలో స్వయంభు వెలసిన మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారిని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గండి పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆలయం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు.ఆలయ అధికారి వెంకటలక్ష్మి కుమార్,సిబ్బంది ఐటీడీఏ పీవో కి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఆలయ సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## రేపు జగ్గంపేటలో శ్రీరామ శోభాయాత్ర



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 4:** ఈనెల 6వ తేదీ ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకుని జగ్గంపేలో శ్రీరామ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట హైస్కూల్ వద్ద సోమాలమ్మ తల్లి గుడి దగ్గర నుంచి ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు, హిందూ సంఘాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 4:** జగ్గంపేట నెహ్రూ కాలనీలో పెన్షనర్స్ భవనం పక్కన ఆంజనేయ స్వామి గుడి వద్ద వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఈ చలివేంద్రాన్ని వాకర్స్ హెల్త్ క్లబ్ మాజీ గవర్నర్ కొత్త కొండబాబు, ఎలక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ప్రారంభించారు. బాటసారులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. అనంతరం పెన్షనర్స్ భవనం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ముమ్మిడివరపు సురేష్, కార్యదర్శి సతీష్ , జోనల్ చైర్మన్ వెత్సా నాగ సత్య, ఉపాధ్యక్షుడు కంటే ఉదయ భాస్కర చౌదరి , సీనియర్ వాకర్స్ చంద్రమౌళి వెంకట శాస్త్రి, దామెర భాస్కర రావు, కె.సత్యనారాయణ పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## పిల్లింగ్ స్టేషన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**కొయ్యలగూడెం, పెన్ పవర్, ఏప్రిల్: 4:**ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం గంగవరం మూడు పుంతల రోడ్డు లో ఇండియన్ ఆయిల్ శ్రీ లక్ష్మీ నరసింహ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పెట్రోల్ బంక్ ఓనర్ బల్లె నరేష్ ఆహ్వానంతో గంగవరం మూడు పుంతల రోడ్డు లో పెట్రోల్ బంక్ ఓపెనింగ్ కి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కరాటం ఉమా ,దుగ్గిన శ్రీను, కుమార్ ,కస్మర్తి ఉమా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీకోసం మీ చింతమనేని



**పెదపాడు, పెన్ పవర్, ఏప్రిల్:4:**ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం ప్రతి పేద వాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తాం పెదపాడు మండలం వీరమ్మ కుంట గ్రామంలో జరిగిన మీకోసం మీ చింతమనేని కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ప్రతి పేద వాడి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల వివరాల సేకరణ ప్రక్రియను ఇప్పటికే గ్రామాల్లో ముమ్మరం చేశామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. మీ కోసం మీ చింతమనేని కార్యక్రమంలో బాగంగా పెదపాడు మండలం వీరమ్మకుంట గ్రామం లో శుక్రవారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు,గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభ లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి కాలంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ, కాలనీలు నిర్మిస్తామంటూ జగన్ ప్రభుత్వం దగా చేసిందని, నివాసయోగ్యం కాని ప్రాంతాలను కాలనీలుగా ఎంపిక చేసి భూసేకరణలో వైసిపి నాయకులు ఎన్నో అవకతవకలకు, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వంగయాగూడెం నుండి పెరికీడు వరకు ఉన్న రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో పేదలకు మూడు సెంట్ల ఇంటిస్థలం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చర్యలు తీసుకు న్నారని ఆయన తెలిపారు. జగన్ అండ్‌కో దోచుకున్న ప్రభుత్వ సొమ్మును తిరిగి ఖజానాకు చేరేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారులి

## పోలీసులు సమయానికి స్పందించారు...

- ప్రాణాన్ని నిలిపారు...
- ఆదుకున్న 100 కాల్



**అనపర్తి,పెన్ పవర్, ఏప్రిల్ 4:** అనారోగ్య సమస్యలను తట్టుకో లేక ఆత్మహత్యకు పాల్పడి కాలువలో మునుగుతూ తేలుతున్న పోతున్న వ్యక్తి ప్రాణాలను కాపాడిన అనపర్తి పోలీసులను అనపర్తి ప్రజలు స్థానికుడైన సత్తి రామారెడ్డి అనే వృద్ధుడు అనపర్తి ధరణికోట శివాలయం వద్ద ఎర్ర కాలువ రేవులో దిగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.

వృద్ధుడు మునుగుతూ తేలుతూ కాలువలో కొట్టుకుపోతుండగా కెనాల్ రోడ్డుపై వెళ్తున్న కొందరు స్పందించి 100 కాల్ చేశారు.

కాల్ సెంటర్ వారు వెనువెంటనే స్పందించి అనపర్తి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్రీను నాయక్ 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెనువెంటనే కాలువ వెంబడి వృద్ధుడు కొట్టుకుపోతున్న ప్రాంతానికి చేరుకొని అతడిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు నిలిపారు.

అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వృద్ధుడికి ప్రధమ చికిత్స అందించి అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించడంతో వృద్ధుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.

100 కాల్ అందుకోగానే సిబ్బందిని, వెనువెంటనే స్పందించిన ఎస్సై శ్రీను నాయక్ రైటర్ శంకర్ లను పలువురు అభినందించారు.

## అప్పనవీడులో యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీల క్లీనింగ్





ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4: దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన వీడు పంచాయతీ పరిధిలోని అభయాంజనేయ స్వామి గుడి వద్ద పూడుకుపోయిన డ్రైనేజీతో భక్తులకు, నివాసితులకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీలో వ్యర్థాలు తొలగించి మురుగునీటిపారుదలకు ఇబ్బందులు లేకుండా పంచాయతీ సెక్రటరీ సిహెచ్ పద్మారావు చర్యలు తీసుకున్నారు. మూడు రోజులపాటు పారిశుద్ధ్య కార్మికులు డ్రైవ్ లోని వ్యర్థాలను తొలగించడానికి శ్రమించారు. వచ్చే భక్తులకు, నివాసితులకు ఉపశమనం కలిగించారు. డ్రైనేజీ సమస్యపై స్పందించిన స్పందించిన కూటమి నాయకులకు, పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఈ సందర్భంగా భక్తులు, నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొనసాగుతున్న కంబాల శ్రీనివాసరావు సేవలు

- జర్నలిస్టు వైద్య ఖర్చులకు 25 వేలు
- వాలీబాల్ క్రీడాకారులకు 28వేలు
- పేదింటి పెళ్లి ఖర్చులకు 10వేల రూపాయలు



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 04 :** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న జర్నలిస్టు నక్క రామరాజుకు వైద్య పరీక్షల నిమిత్తం విశ్వహిందూ పరిషత్ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు పాతికవేల రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద కంబాల శ్రీనివాసరావు పాతికవేల రూపాయల నగదును జర్నలిస్టు నక్క రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే తనకు ఎనలేని గౌరవమని వారు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడంలో ఎప్పుడూ ముందు ఉంటానని అన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు కొనుగోలు చేసుకునేందుకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు 28 వేల రూపాయలు అందజేశారు. స్థానిక సంజీవయ్య నగర్ కు చెందిన వాలీబాల్ క్రీడాకారులు తమకు వాలీబాల్ ఆడుకునేందుకు సరైన సదుపాయాలు కిట్లు లేవని కంబాల శ్రీనివాసరావును కోరగా తక్షణమే స్పందించి వాలీబాల్ కిట్లు కొనుగోలు చేసేందుకు 28వేల రూపాయల ను తంటికొండ రోడ్ లోని సీఎండి లేఅవుట్ కార్యాలయం వద్ద క్రీడాకారులకు అందజేశారు.

తమ కుమార్తె పెళ్ళికి ఆర్థిక సహాయం చేయమని కొప్పిశెట్టి శ్రీనివాస్,సుజాత దంపతులు కోరగా కంబాల శ్రీనివాసరావు వెంటనే స్పందించి 25వేల రూపాయల నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా తన సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఇనకోటి దొర, మామిడి అయ్యప్ప,దాసరి ధర్మరాజు,వరసాల రవి, కేబుల్ రాజు, నాగరాజు తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాలు అభివృద్ధి...



ఎమ్మెల్యే నల్లమిల్లి.



**అనపర్తి,పెన్ పవర్, ఏప్రిల్ 4** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి నియోజకవర్గం లోని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు . బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలోని 38. 82 లక్షల రూపాయలతో పది సిసి రోడ్లు ను ప్రారంభించారు. రంగాపురం పంచాయతీలోని 3.20 వేలురూపాయలతో 21 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. బిక్కవోలు 38.85 లక్షల రూపాయలతో నాలుగు సీసీ రోడ్లు, ఊలపల్లి గ్రామంలోని కాకర రామన్న చౌదరి ఏడు లక్షలు రూపాయలు తో సౌజన్యంతో నిర్మించిన బస్టాండ్ ను ప్రారంభించారు. రంగాపురంలోని 21 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు సిసి రోడ్లను, ఇల్లపల్లి గ్రామంలోని 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లను, ఆర్ఎస్పేటలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్లను, బిక్కవోలు 35 లక్షల రూపాయలతో నిర్మించే ఐదు సిసి రోడ్లను, ఊలపల్లి లో 30 లక్షల రూపాయలతో నిర్మించే మూడు సీసీ రోడ్లను శంకుస్థాపనలు చేశారు. ఊలపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తేతలి సుమ కూటమి నేతలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు



ఆర్డీవో ఎస్. మల్లి బాబు.

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 4 :** కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో ఎస్. మల్లిబాబు అధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం ఆర్.డి.వో శ్రీ. మల్లి బాబు ఆధ్వర్యంలో డి.ఐ.ఒ డా. కె.వి. సుబ్బ రాజు మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్(వి.ఓ మీటింగ్స్), గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు ద్వారా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు.ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపిఎన్డిటి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడంజరుగుతుందన్నారు.

కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 116 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.మార్చి నెలలో 2 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 22 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశాల ప్రకారం జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు , కమ్యూనిటీ సెంటర్లు, గ్రామ, వార్డ్ సచివాలయాలలో మొత్తం 710 ఫ్లెక్స్ బ్యానర్ లు ముద్రించడం జరుగుతుందని వారి ద్వారా పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం,ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. మొదటిసారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు (అతిక్రమణకి) 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 10,000 జరిమానా, రెండవ సారి ఈ చట్ట పరిధి లో చేసిన ఏదేని తప్పుకు 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50,000 జరిమానా విధించబడును. పై శిక్షలతో పాటు వైద్యుల మొదటి అతిక్రమణకు భారత వైద్య మండలి / రాష్ట వైద్యులు సంఘం నుండి న్యాయ స్టానంలో పిర్యాదు నమోదు చేయబడి మరియు దాని పరిష్కారము కోర్ట్ ద్వారా జరిగే వరకు వారి పేరు మండలి రిజిస్టరు నుండి ఉపసంహరించబడుతుంది / నిలిపివేయబడుతుందని తెలిపారు.నేర నిర్ధారణ జరిగితే వారి పేరు వైద్య మండలి రిజిస్టర్ నుండి 5 సంవత్సరాల వరకు తొలగింపబడుతుందని తెలియజేసారు.జిల్లా లో చట్ట వ్యతిరేకంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమాచారము లేక నమోదు కానీ స్కానింగ్ కేంద్రాలు, అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 3365 )కు తెలియ చేయవలసిందిగా కొరడమైనది. ఈ జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఇందిరా శ్రీ శైలజ ,డా. డి. విజయ్ ప్రదీప్, వన్ టౌన్ ఎ.ఎస్.ఐ , సిహెచ్. నరసింహ రావు , కే. సింహాద్రి, యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఒ, శ్రీ. ఎం. శివ కుమార్ స్వచంద సంస్థ ప్రతినిధులు డి.పి.ఆర్.ఒ శ్రీ. నాగార్జున, పి. సత్యవతి, హెల్త్ ఎడ్యుకేటర్, .కె.గోవింద్ హెల్త్ అసిస్టెంట్, ఎల్.శృతి,ఇతర సిబ్బంది ఇతర పాల్గొన్నారు.

## వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. -వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, 4:**గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా నియమితులైన సూరాబత్తుల శ్రీనివాస్ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిబాబు నూతనంగా నియమితులైన శ్రీనివాస్ ను శాలువతో సత్కరించి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు పడుతున్న సమస్యలు పరిష్కారానికి కృషిచేయడమే కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే విధంగా పనిచేయాలన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.



# వ్యవసాయ కళాశాల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 04 :** రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ (రావెప్) కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక అధికారిణి డాక్టర్ సిహెచ్ సునీత ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. వ్యవసాయ విద్యతో పాటు విద్యార్థులలో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో మార్పు తీసుకురావాలని విద్యార్థులను గ్రామస్తులు కోరారు. గ్రామంలో విద్యార్థులు నిర్వహించే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని గ్రామస్తులు చెప్పారు. గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవం వేడుక కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు సచివాలయాల ఆవరణలో, ఉన్నత పాఠశాల, రైతు సేవా కేంద్రాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ విద్యలో ప్రవేశం కోసం అవగాహన కల్పించి భవిష్యత్తులో విద్యతోపాటు విద్యానంతరం ఉపాధి అవకాశాల గురించి కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. ఈ ప్రత్యేక జాతీయ సేవా పథకం శిబిరం ద్వారా గ్రామంలో వారం రోజులు పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక అధికారిణి డాక్టర్ సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మల్లికార్జునరావు గౌరీదేవి ఇతర సిబ్బంది గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

## అక్కూ కాకినాడలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కాకినాడ, పెన్ పవర్ ఏప్రిల్ 4:**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో భారత స్వతంత్ర సంగ్రామంలో ప్రధాన పాత్ర పోషించిన బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతిని 5 వ తేదీన సెలవుదినం కావడంతో ఈ రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీ మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో కీలక భూమిక పోషించారని, ప్రత్యేకంగా అస్పృశ్యత నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి భారతీయ సమాజాన్ని సమానత్వం వైపు నడిపించిందని వివరించారు. విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు, సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేపట్టిన సంస్కరణలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని ఆమె తెలిపారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎం. పోచయ్య, డా. ఎం. నాని బాబు, డా. హారిక, డా. మధు కుమార్, డా. శ్రీ రామరాజు, మొహమ్మద్ నదీమ్, డా. హరి బాబు, డా. గోపి, డా. శ్రీదేవి, శ్రీమతి రాధా మాధవి పాల్గొన్నారు. బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హాజరై నివాళులు అర్పించారు.

# సజ్జలకు ఏమైంది...



**నెల్లూరు ఏప్రిల్ 4 పెన్ పవర్:** వైసీపీ కీలక నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా తెరపైకి రావడంలేదు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల మిటింగ్ లో కూడా సజ్జల లేరు. వైసీపీలో సహజంగా ఇలాంటి మీటింగ్ లను ఏర్పాటు చేసేది, నిర్వహించేది కూడా ఆయనే, కానీ తాడేపల్లిలో జరిగిన ఈ మీటింగ్ కి ఆయన హాజరు కాలేదు. కొన్నాళ్లుగా అస్సలు తాడేపల్లిలో జరిగే సమావేశాల్లో, బయట జగన్ పాల్గొనే కార్యక్రమాల్లో కూడా సజ్జల కనపడ్డం లేదు. అసలు సజ్జల ఎక్కడున్నారు, పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదు..వైసీపీ ఓడిపోయిన తర్వాత సజ్జలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందని ఓ వర్గం విమర్శలు చేసింది. అయితే జగన్ ఈ మాటల్ని పట్టించుకోలేదు సరికదా సజ్జల ప్రయారిటీని ఆయన ఏమాత్రం తగ్గించలేదు. పార్టీ ఓడిపోయిన తర్వాత జరిగిన నిరసనలు, పార్టీ మీటింగ్ లలో కూడా సజ్జల కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయనను వేలెత్తి చూపించేవారు తర్వాతి కాలంలో సైలెంట్ అయ్యారు. ఇక సజ్జల తనయుడు భార్గవ్ రెడ్డికి పార్టీ సోషల్ మీడియా వింగ్ ని పూర్తిగా అప్పగించేయడం కూడా చాలామందికి ఇష్టం లేనట్టుగా ఉంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చూపించి, జగన్ ని భ్రమల్లో పెట్టి వాస్తవాలు తెలియకుండా చేసి పార్టీకి నష్టం జరిగేలా చేశారంటూ సోషల్ మీడియా వింగ్ పై కూడా విమర్శలు వచ్చాయి. కానీ జగన్ పట్టించుకోలేదు. ఆ తర్వాత పోసాని అరెస్ట్, విచారణలో ఆయన చెప్పిన విషయాలు కొన్ని సజ్జలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పార్టీ వీడిన సీనియర్ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా జగన్ చుట్టూ కోటరీ ఉందని చేసిన ఆరోపణలు కూడా వైరల్ గా మారాయి. ఆ తర్వాతే సజ్జల పార్టీ వ్యవహారాలకు కాస్త దూరం జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ తరపున వాయిస్ వినిపించే ఆయన కొన్నాళ్లుగా మీడియా ముందుకు రావడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో కూడా కనపడ్డం లేదు. నిజంగానే జగన్ ఆయన్ను దూరం పెట్టారా లేదా అనేది తేలాల్సి ఉంది.ఒకవేళ తనకు తానే సజ్జల, జగన్ కి దూరంగా ఉన్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. సహజంగా ఒక పార్టీలో ఇలాంటి ఆరోపణలు వస్తే.. కొన్నాళ్లు సదరు వ్యక్తి పార్టీకి దూరంగా ఉన్నట్టు సీన్ క్రియేట్ చేస్తారు. ప్రస్తుతం వైసీపీలో కూడా అదే జరుగుతోందా అనేది తేలాల్సి ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడ జగన్ ని అంటిపెట్టుకుని ఉన్న సజ్జల, 2024 ఓటమి తర్వాత కూడా కొన్నాళ్లు పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నారు. సడన్ గా ఇప్పుడు సైలెంట్ అవ్వడం వెనక ఏదో జరుగుతోందనే అనుమానం ఉంది. పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత ఆయన ఎంట్రీ ఇస్తారేమో తెలియాలి.కీలకమైన నేత కొన్నిరోజులుగా కనపడ్డం లేదు. సోషల్ మీడియాలో ఆయనపై వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం విశేషం. ఉద్దేశపూర్వకంగానే వారు స్పందించడంలేదా, లేక వారికి కూడా సరైన సమాచారం లేదా అనేది తేలాల్సి ఉంది. గతంలో పార్టీ చేపట్టే కార్యకలాపాలు, నిరసనలు, ప్రెస్ మీట్లలో మాట్లాడాల్సిన అంశాలు.. ఇలాంటివన్నీ సజ్జల నుంచే బయటకు వచ్చేవి. కానీ ఇప్పుడాయన లేకపోయినా నేతలు మీడియా ముందుకొస్తున్నారు. మరి ఈ ఆదేశాలు ఇచ్చేది ఎవరు, ఎవరి డైరక్షన్లో ఇవన్నీ జరుగుతున్నాయి. నేరుగా జగన్ నేతలతో మాట్లాడే అవకాశం లేదు. కార్యక్రమాల గురించి కబురందించడానికి, వాటిని సమన్వయ పరచడానికి కీలక నేత ఒకరు ఉండాలి. సజ్జల లేనప్పుడు ఆ పని ఎవరు చేస్తున్నారు..? ఇవన్నీ ఎలా జరుగుతున్నాయి..? మరికొన్నిరోజులాగితే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు



**రాజమండ్రి ఏప్రిల్ 4, పెన్ పవర్:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి.

కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పే

పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫూటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల–పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్‌లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యాయి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్‌లైడ్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్‌కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్‌పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్‌కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్‌పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్న రెయిలింగ్ వద్ద కూర్చోబెట్టారు. ఆ తర్వాత పాస్టర్‌ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు.బుల్లెట్‌ను ఆటోడ్రైవర్లు తోసుకుంటూ రింగ్ వద్ద ఉన్న ట్రాఫిక్ బూత్ దగ్గరకు తీసుకోవచ్చి.. ముఖం కడుక్కోవడానికి ఆయనకు ట్రాఫిక్ ఎస్ఐ నీళ్లు ఇవ్వగా.. ఆ తర్వాత బూత్ ఎదురుగా ఉన్న గడ్డిలో రాత్రి 8.20 గంటల వరకు పాస్టర్ నిద్రపోయాడు. ఆ తర్వాత మద్యం మత్తులో వాహనం నడపడం నేరమని ఎస్ఐ కౌన్సెలింగ్ ఇవ్వగా.. తర్వాత ఇన్నోటెల్ హోటల్ పక్కన ఉన్న టీస్టాల్ వద్దకు తీసుకెళ్లి టీ తాగించారు. టీ తాగిన తర్వాత ప్రవీణ్ బుల్లెట్‌పై ఏలూరు వైపు బయల్దేరి వెళ్ళగా.. ట్రాఫిక్ ఎస్ఐ వద్దని వారించినా ఆయన ఆగలేదు.అతను ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి టీ తాగడానికి వెళ్లడం, తిరిగి ట్రాఫిక్ బూత్ వద్దకు వచ్చిన దృశ్యాలు ఇన్నోటెల్ హోటల్ సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత టోల్‌గేట్లు దాటుకుని ఏలూరు చేరుకున్నాక అక్కడ టానిక్ వైన్స్‌లో మద్యం కొని, రూ.350 ఫోన్‌పే చేసినట్టు గుర్తించారు. అక్కడి వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ప్రయాణానికి పక్కా ఏర్పాట్లతోనే అతను బయల్దేరాడు. తలకు జావా కంపెనీ హెల్మెట్, కాళ్లకు తెలుపు రంగు బూట్లు, బుల్లెట్‌కు వెనుక ఒక బ్యాగ్ పెట్టుకుని బయల్దేరాడు.విజయవాడ వచ్చే వరకు చాలా చోట్ల ఆగినా సరే హెల్మెట్ తీయలేదు. రామవరప్పాడు రింగ్ సమీపంలో పడిన సమయంలో.. అతను ఎవరు అనేది ట్రాఫిక్ పోలీసులకు తెలియదు. బుల్లెట్ హెడ్‌లైట్ పగిలిపోయి వైరుతో వేలాడుతూ ఉండడం, సేఫ్టీ రాడ్లు వంగిపోవడం, చేతులకు కొట్టుపోయినట్టుగా గాయాలు ఉండటం, హెల్మెట్‌కు సొట్ట పడటంతో వీడియోలు, ఫొటోలు తీసారు. హెల్మెట్ అవగాహన కోసమే తాను ఫోటోలు తీసాను అని ఎస్సై వివరించారు.

సీసీ కెమెరాలు చూపించిన సమయాలు ఒకసారి చూస్తే..

24వ తేదీ సాయంత్రం 4.45 గంటలకు ప్రవీణ్ గొల్లపూడిలో పెట్రోలు బంక్‌కు చేరుకున్నారు.

5.13 గంటలకు మహానాడు కూడలిలో జాతీయ రహదారిపై సీసీ కెమెరాలో కనిపించారు.

5.30 గంటలకు పోలీసులు రామవరప్పాడు రింగ్ వద్ద ట్రాఫిక్ బూత్ వద్దకు తీసుకొచ్చారు.

5.30– 8.20 గంటల వరకు బూత్ ఎదురుగా గడ్డిలో నిద్రపోయారు.

రాత్రి 8.47 గంటలకు రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు వైపు వెళ్లారు.

## సొంత టీమ్ ఏర్పాటు చేసే పనిలో లోకేష్



**గుంటూరు, ఏప్రిల్ 4, పెన్ పవర్:** టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు త్వరలో 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన వయసు?80 ఏళ్లకు దగ్గర పడుతాయి. 2029 ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారో లేదో తెలియదు. శరీరం సహకరిస్తే పోటీ చేసే ఛాన్స్ లేకపోలేదు. చంద్రబాబు వయసు దృష్ట్యా?తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నారా లోకేశ్ ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మొత్తం లోకేశ్ చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఇప్పటికే తెరవెనుక పార్టీకి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక? ఆ తర్వాత కేబినెట్ కూర్పులోనూ లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత ఎమ్మెల్సీల ఎన్నిక?నామినేటేడ్ పోస్టుల భర్తీలోనూ లోకేశ్ చెప్పిన వారికి పదవులు వరించినట్లు పార్టీలో చర్చ నడుస్తోంది. అటు ప్రభుత్వంలో?ఇటు పార్టీలో లోకేశ్ చెప్పిందే సాగుతోంది. ప్రస్తుతం పార్టీలో లోకేశ్ కు ఎదురు చెప్పే నేతలే లేరు.2029 ఎన్నికల నాటికి పార్టీలోని పలువురు సీనియర్లకు ఉద్వాసన పలకాలని లోకేశ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం పార్టీలో ఉండి?అనేక పదవులు అనుభవించిన నేతలను పక్కన పెట్టాలని ఓ అంచనా వచ్చినట్లు పార్టీ వర్గాలు కోడై కూస్తున్నాయి. 2029 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వీలయినంత ఎక్కువ మంది యువకులకు టికెట్లు ఇచ్చేందుకు మంత్రి లోకేశ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా నేతలను ఎంపిక చేసుకున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు కొత్త ముఖాలకు చోటు కల్పించి?తన మార్క్ ను చూపించుకున్నారు. 2029 ఎన్నికల నాటికి పూర్తి తన ప్రభావం ఉండేలా?ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నారు మంత్రి లోకేశ్. గత ఎన్నికల్లో అనేక మంది యువతకు టికెట్లు ఇచ్చారు. అందులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీశ్ మాథుర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ ఐటీ సెల్ ఇన్ చార్జ్, అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ పాత్రుడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది నేతలు ఉన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దేవినేని ఉమా లాంటి వారికి?2029లో టికెట్లు ఇచ్చే ఛాన్స్ లేదని సమాచారం. మాజీ మంత్రి యనమలకు?ఆయన కూతురు, అల్లుడి చేసిన ఘనకార్యాలతో చెక్ పెట్టేశారు. దానికి తోడు ఆయన లేఖ రాసి సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. ఇదే సమయంలో వయసు మీద పడిన నేతలతో పాటు వరుసగా పదవులు అనుభవించిన నేతలను లోకేశ్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సీనియర్ నేతలను?వచ్చే ఎన్నికల్లో దూరం పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్టీలో వరుసగా మూడుసార్లు పదవులు అనుభవించిన వారికి?2029 ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నారు. సీనియర్ నేతల అవినీతి, అక్రమాలపై నివేదికను తెప్పించుకున్నారట లోకేశ్. సుదీర్ఘ కాలంగా పాటు పార్టీలో ఉన్న వారి స్థానంలో కొత్త నేతలు, యువకులకు టికెట్లు ఇవ్వాలని నారా లోకేశ్ ఓ అంచనా వచ్చేసినట్లు తెలుస్తోంది.

## పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్: :** టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకోని కొలికిపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసీనేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది. పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యలు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గంలో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు.

తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాడర్కు హామీ ఇచ్చారు దీంతో కొలుకుపూడి శ్రీనివాస్ కు గట్టి వార్నింగ్ ఇవ్వటానికి అధిష్టానం సిద్ధమవుతున్నట్టుగా పార్టీ వర్గాల నుంచి ప్రచారం జరుగుతుంది.లేదా కొలికపోటుకు ప్రత్యామ్నాయంగా ఏమన్నా తిరువూరులో పార్టీ క్యాడర్ కోసం చర్యలు చేపట్టే అవకాశాలు ఉంటాయా అనేది కూడా చర్చ జరుగుతుంది.

# విశ్వంభర లో నటుడు ప్రవీణ్ కల నెరవేరింది

తెలుగు సినిమా ఇండస్ట్రి లొ ఈ తరం నటులు, దర్శకులు, టెక్నిషియన్స్ లొ చాలా శాతం మంది అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి అనటం లొ అతిశయెక్తి లేదు. దిల్ రాజు నిర్మించిన కొత్తబంగారులొకం చిత్రం నుండి కొత్త టాలెంట్ ఆర్టిస్ట్ గా ప్రవీణ్ తన నట జీవితాన్ని మెదలుపెట్టారు.. ఆ చిత్రం తరువాత చాలా చిత్రాల్లొ గొదారి స్లాంగ్ తొ కామెడి చేసి తెలుగు ప్రేక్షకుల్ని అలరించాడు. దర్శకుడు మారుతి దర్శకత్వం లొ ప్రేమ కథా చిత్రమ్ లొ మరొక్క సారి ప్రేక్షకుల్ని తన నటనతొ తన టైమింగ్ కామెడి తొ నవ్వించాడు. అంతేకాదు దాదాపు ప్రతి చిత్రం విభిన్న పాత్రలు చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ప్రవీణ్ స్వతహాగా మెగాస్టార్ అభిమాని, కాని మెగాస్టార్ తో ఖైదీ నెంబర్ 150, వాల్తేరు వీరయ్య లో నటించిన ఆశించినంత స్కీన్ స్పేస్ రాలేదు.. ఎవరు ఊహించని విధంగా విశ్వంభర చిత్రం లో .. దాదాపు మెగాస్టార్ తొ ఎక్కువ స్కీన్ స్పేస్ పంచుకుని అవకాశం దక్కింది. దానికి ప్రవీణ్ ఆనందానికి అవధులు లేవు. అంతేకాదు మెగాస్టార్ తొ తన అభిమాన ముచ్చట్లు షాట్ గ్యాప్ లొ పంచుకున్నాడని ఆయనతొ యాక్ట్ చేయడం అంటే అది తన అదృష్టం గా భావిస్తున్నానని తెలిపాడు. కేవలం నటించే అవకాశమే కాదు ఆయనతొ కామెడి చేసే ఛాన్స్ వచ్చిందని రేపు థియోటర్స్ ఆ కామెడి చూసి ప్రేక్షకులు నవ్వుకుంటారని తెలిపాడు.

# మరో రెండు మ్యాచ్‌లకు దూరం.. బుమ్రా ఐపీఎల్‌లో అడుగు పెట్టేది ఎప్పుడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ జట్టుకు స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. ఎప్పటిలాగే ఈ సీజన్ కూడా పేలవంగా ప్రారంభించింది. లీగ్ ప్రారంభంలో ఆడిన రెండు మ్యాచుల్లో ఓటమి పాలైంది. కోల్ కతాతో జరిగిన మూడో మ్యాచ్ లో గెలిచి ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంది. బుమ్రా ఉంటే ముంబై మరింత పటిష్టంగా మారడం ఖాయం. ముంబై ఫ్యాన్స్ కూడా ఈ స్టార్ బౌలర్ కోసం ఎదురు చూస్తున్నారు. బుమ్రాపై ఐపీఎల్ 2025 లో ఎప్పుడు బరిలోకి దిగుతాడో ఒక క్లారిటీ వచ్చేసింది.

బుమ్రా గాయం నుంచి కోలుకొని పూర్తి ఫిట్ నెస్ సాధించినట్టు స్పష్టమవుతోంది. రిపోర్ట్స్ ప్రకారం బుమ్రా గాయం నుంచి కోలుకున్నా అతని రాక కొంత ఆలస్యం కానుంది. ముంబై ఇండియన్స్ ఆడబోయే తదుపరి రెండు మ్యాచ్ లకు ఈ ఫాస్ట్ బౌలర్ దూరం కానున్నాడు. ఏప్రిల్ 4న లక్నో సూపర్ జయింట్స్ తో జరగబోయే మ్యాచ్ తో పాటు.. ఏప్రిల్ 7న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఆడబోయే మ్యాచ్ కు దూరంగా ఉండనున్నారు. ఏప్రిల్ 13 న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరగబోయే మ్యాచ్ కు బుమ్రా అందుబాటులో ఉండనున్నాడు. జూన్ నెలలో ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఐపీఎల్ తర్వాత రెండు వారాల్లో ఇంగ్లాండ్ కు భారత్ పయనం కావాల్సి ఉంది. టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో కీలకంగా మారిన ఈ సిరీస్ లో బుమ్రా ఆడడం చాలా కీలకం. ఈ సుదీర్ఘ సిరీస్ కు బుమ్రా తాజాగా ఉండాలంటే అతనికి మరింత రెస్ట్ బీసీసీఐ భావిస్తోందట. పైగా ఈ సిరీస్ కు రోహిత్ స్థానంలో టెస్ట్ కెప్టెన్ గా బుమ్రాను ఎంపిక చేయడం దాదాపుగా ఖరారైంది. దీంతో బుమ్రాను బీసీసీఐ ఉన్నపళంగా ఐపీఎల్ ఆడించేందుకు రిస్క్ చేయడం లేదు. గతేడాది భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటకు దూరమై సర్జరీ చేయించుకుని రెస్ట్ తీసుకున్నాడు. గాయం కారణంగా ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకీ కూడా బుమ్రా దూరమయ్యాడు. ప్రస్తుతం బెంగుళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) పర్యవేక్షణలో ఉన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ కు ముందు రూ.18 కోట్ల రూపాయలతో ఈ టీమిండియా పేసర్ ను ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకుంది. బుమ్రా లేకపోవడం ముంబైకి అతి పెద్ద మైనస్ కానుంది. బుమ్రా లేకపోయినా ట్రెంట్ బోల్ట్, దీపక్ చాహర్ లతో ముంబై పటిష్టంగానే కనిపిస్తుంది. ఇప్పటివరకు 133 మ్యాచ్ ల్లో 7.3 ఎకనామితో బుమ్రా 165 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 5 వికెట్ల ఘనత అందుకున్నాడు.

# యువ క్రికెటర్‌కు బంపర్ ఆఫర్.. ఐపీఎల్ వద్దనుకుంటే ఇంగ్లాండ్ కెప్టెన్‌ను చేశారు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఐపీఎల్ నుంచి వైదొలుగుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 26 ఏళ్ల ఈ యువ క్రికెటర్ ఐపీఎల్ కంటే దేశానికే ఎక్కువగా ప్రాధాన్యమిచ్చాడు. ఇంగ్లాండ్ క్రికెట్ పైనే ఆడడంపై తాను దృష్టి పెట్టినట్టు ఖరాఖండిగా చెప్పేశాడు. దీంతో ఇప్పుడు బ్రూక్ కు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు కొత్త కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఇంగ్లాండ్ టీ20 క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా బ్రూక్ ను నియమించనుంది. అధికారిక ప్రకటన రాకపోయినా బ్రూక్ ఇంగ్లాండ్ టీ20 కెప్టెన్ కావడం దాదాపుగా ఖరారైనట్టు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్ జోస్ బట్లర్ తన కెప్టెన్సీ పదవికి రాజీనామా చేశాడు. శుక్రవారం (ఫిబ్రవరి 28) బట్లర్ తన కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నాడని అధికారికంగా ప్రకటించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా పరాజయాలే ఇందుకు కారణమని తెలుస్తుంది. బట్లర్ టీ20, వన్డేల నుంచి నుంచి తప్పుకోవడంతో అతని స్థానంలో హ్యారీ బ్రూక్ ను టీ20 కెప్టెన్ గా ప్రకటించనున్నారు. ఇక వన్డేల్లో బెన్ స్టోక్స్ కు ఆ బాధ్యతలు అప్పజెప్పే అవకాశమున్నట్టు తెలుస్తుంది. స్టోక్స్ వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించినా.. అతన్ని జట్టులోకి తీసుకురావాలను ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు భావిస్తోందట.

ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ జట్టుకు కెప్టెన్సీ చేస్తున్న స్టోక్స్.. కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కోరిక మేరకు ఇంగ్లాండ్ తరఫున వన్డే క్రికెట్ ఆడటానికి స్టోక్స్ అంగీకరించినట్టు తెలుస్తుంది. స్టోక్స్ కు వన్డే కెప్టెన్సీ అప్పగించి బ్రూక్ కు వైస్ కెప్టెన్సీ అందించాలని ఈసీబీ భావిస్తున్నారు సమాచారం. ఒకవేళ %జుజదీ% స్టోక్స్‌ను తిరిగి జట్టులోకి తీసుకోకూడదని నిర్ణయించుకుంటే, వన్డే జట్టుకు కూడా బ్రూక్ నాయకత్వం వహించే అవకాశం ఉంది.

# ఒకే జట్టుకు ఆడుతూ 200 వికెట్లు.. కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ అరుదైన ఘనత!




**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ బంధం విడదీయలేనిది. 14 సీజన్ లుగా కేకేఆర్ జట్టు తరపున ఆడుతూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చాడు. జట్టులో ఎవరు వచ్చి వెళ్లినా ఈ విండీస్ మిస్టరీ స్పిన్నర్ మాత్రం కామన్ గా ఉంటాడు. ప్రస్తుతం ఐపీఎల్ లో కోల్‌కతా తరపున తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నరైన్.. ఐపీఎల్ చరిత్రలో ఒక ఆల్ టైమ్ రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఈడెన్ గార్డెన్ వేదికగా గురువారం (ఏప్రిల్ 3) సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో కామిందు మెండీస్ వికెట్ తీసుకోవడం ద్వారా ఈ విండీస్ స్పిన్నర్ కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. మెండీస్ వికెట్ తో ఐపీఎల్ లో ఒకే జట్టుకు ఆడుతూ 200 వికెట్లు తీసుకున్న బౌలర్ గా నరైన్ తొలి బౌలర్ గా చరిత్ర సృష్టించాడు. ముంబై ఇండియన్స్ తరపున లసిత్ మలింగ 195 వికెట్లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ లో నరైన్ మొత్తం 182 వికెట్లు పడగొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున ఆడుతూ 18 వికెట్లు తీసుకున్నాడు. 2012 ఐపీఎల్‌లో కేకేఆర్ తొలిసారి టైటిల్ గెలుచుకున్నప్పుడు నరైన్ 24 వికెట్లు పడగొట్టాడు. 2014లో కేకేఆర్ రెండవ ట్రోఫీ సాధించినప్పుడు 21 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక గత సీజన్ లో కోల్ కతా విజేతగా నిలిచినప్పుడు 17 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ క్రికెట్ లో ఓవరాల్ గా ఈ రికార్డ్ సమిత్ పటేల్ పేరిట ఉంది. ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ నాటింగ్‌హామ్‌షైర్ తరపున 208 వికెట్లు తీసి టాప్ లో ఉన్నాడు. నరైన్ ఈ ఐపీఎల్ ముగిసేసరికి సమితి పటేల్ రికార్డ్ బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఈ సీజన్ లో కనీసం 10 మ్యాచ్ లు ఆడుతుంది. ఈ 10 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొడితే ఒకే జట్టు తరపున టీ20 క్రికెట్ లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో నరైన్ ఇప్పటివరకు 3 మ్యాచ్ లు ఆడి 2 వికెట్లు తీసుకున్నాడు.

# సమస్య ఏదైనా తగ్గేదేలే అంటున్న హీరోయిన్లు



షీ అవార్డ్‌లో వరలక్ష్మి శరత్‌కుమార్ తెల్లటి డ్రెస్‌లో గ్లామరస్ లుక్‌లో నెయిల్స్



ఎలాంటి సమస్యనైనా, ఎన్ని ఇబ్బందులనైనా ధైర్యం, సంకల్పంతో ఎదుర్కోవచ్చని చాటి చెప్తున్నారు సౌత్ హీరోయిన్లు. కేవలం ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లో కూడా తాము స్ట్రాంగే అని నిరూపిస్తున్నారు మన హీరోయిన్లు. వారిలో నభా నటేష్, రకుల్ ప్రీత్ సింగ్, సమంత, రష్మిక ఉన్నారు. ఒక ఆరు నెలల ముందు జిమ్ లో 80 కేజీలు బరువు లిఫ్ట్ చేస్తున్నప్పుడు అనుకోకుండా గాయపడింది రకుల్ ప్రీత్ సింగ్. చిన్న గాయమే కదా తగ్గిపోతుందనుకుని ముందు దాన్ని అశ్రద్ధ చేసిందట రకుల్. కానీ ఉండేకొద్దీ ఆ ప్రాబ్లమ్ చాలా పెద్దదైందని, దాని వల్ల ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వచ్చిందని, ఆరు నెలలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదని చెప్తోంది. అయితే దాని తీవ్రత గతంలో కంటే ఇప్పుడు కాస్త తగ్గిందని, మెల్లిగా ఇప్పుడు తన పనులు తాను చేసుకోగలుగుతున్నానని, అన్నీ సిట్యుయేషన్స్ మనకు అనుకూలంగానే ఉండవని, కొన్నిసార్లు మన మైండ్, బాడీ మనకు ఏవో చెప్పడానికి ట్రై చేస్తాయని వాటిని వింటూ ఆ దారిలో నడవాలని ఏదీ అతిగా చేయకూడదని, అప్పుడే మంచి ఆరోగ్యం దక్కుతుందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది. నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నభా నటేష్ కొన్నాళ్ల కిందట యాక్సిడెంట్ కు గురై తీవ్రంగా గాయపడింది. దీంతో సినిమాలకు దూరమవాల్సి వచ్చింది నభా. ఇప్పుడు ఆ గాయం నుంచి కోలుకున్న నభా, మళ్లీ వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతోంది. రెస్ట్ తీసుకున్న టైమ్ లో సమయం విలువ తెలిసిందని, ఆ టైమ్ లో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని నభా తెలిపింది.

ఇక సమంత మయోసైటిస్ సమస్యతో ఎంత ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు. ఆ వ్యాధికి ట్రీట్‌మెంట్ తీసుకోవడానికే సమంత సినిమాల నుంచి గ్యాప్ కూడా తీసుకుంది. సిటాడెల్ సెట్స్ లో ఆ వ్యాధి వల్ల ఎన్నోసార్లు స్పృహ తప్పి పడిపోయిందట సమంత. ఎలాగైనా ఆ ప్రాజెక్టు పూర్తైతే చాలని ఎన్నో సార్లు అనుకున్నానని చెప్తున్న సమంత ఇప్పుడు ఆ సమస్య నుంచి పూర్తిగా కోలుకుని వరుస ప్రాజెక్టులతో బిజీ అవుతూ నిర్మాతగా కూడా కొత్త వ్యాపారాన్ని మొదలుపెట్టి సత్తా చాటాలని చూస్తుంది.

వీరంతా ఒకెత్తయితే రష్మిక మరింత స్పెషల్. కాలికి గాయమైనా కట్టు కట్టుకుని, నడవలేకపోయినా తన పని తాను చేసుకుంటూ వెళు ్లంది. నడవలేని సిట్యుయేషన్ లో ఉన్నా వీల్ ఛైర్ లో ఉండి కూడా సినిమా ప్రమోషన్స్ కు హాజరై అందరినీ ఆశ్చర్యపరించి. ఆ కాలి గాయం మరో 9 నెలల పాటూ అంతే ఉంటుందని, అందుకే అది తగ్గేవరకు వెయిట్ చేయకుండా కమిట్ అయిన వర్క్ ను పూర్తి చేస్తున్నానని రష్మిక అంటోంది. కాలు బాలేకపోయినా రష్మిక ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తీరు అందరినీ ఇన్‌స్పైర్ చేస్తుందని రీసెంట్ గా సల్మాన్ ఖాన్ కూడా ఆమెను పొగిడిన సంగతి తెలిసిందే.



సొగసైన తెల్లని దుస్తులలో సంచనా నటరాజన్ గ్రేస్‌ఫుల్ లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com